1st Happy Work Anniversary. Year

షణ్ముఖ
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక

RNI : APTEL / 2023 / 89152

Good for Health
Best for Readers
THE POWER OF RK PEN

సంపుటి : 2 సంచిక : 146 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ గురువారం 10 ఏప్రిల్ 2025 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు

VOLUME : 02 ISSUE : 146 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Thursday 10 April 2025 PAGES : 8 PRICE : 3/-

## 11, 12 తేదీల్లో ఏలూరు, కడప జిల్లాల్లో
# చంద్రబాబు పర్యటన...

11వ తేదీ ఉదయం ఆగిరిపల్లి మండలంలో చంద్రబాబు పర్యటన
వడ్లమాను గ్రామంలో బీసీ వర్గాలతో సమావేశం అనంతరం ప్రజావేదికలో పాల్గొని ప్రసంగించనున్న చంద్రబాబు
రాత్రికి కడప ఒంటిమిట్టలోని సీతారాముల కల్యాణ మహోత్సవంలో పాల్గొననున్న ముఖ్యమంత్రి

(షణ్ముఖ వెలుగు, అమరావతి, ఏప్రిల్ 9)



చంద్రబాబు తన పర్యటనలో భాగంగా ఈ నెల 11వ తేదీ శుక్రవారం ఉదయం పది గంటలకు ఉండవల్లిలోని నివాసం నుంచి హెలికాప్టర్‌లో బయలుదేరి ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండలం వడ్లమాను గ్రామాన్ని చేరుకుంటారు. అక్కడ చంద్రబాబుకు స్థానిక ప్రజా ప్రతినిధులతో పాటు అధికారులు స్వాగతం పలుకుతారు. అనంతరం బీసీ వర్గాల ప్రజలతో వారి పని ప్రదేశంలోనే కలిసి మాట్లాడతారు. అనంతరం 11:30 గంటలకు స్థానిక ప్రజావేదిక వద్ద ప్రజలతో ఆయన ముఖాముఖి నిర్వహిస్తారు. ఆ తర్వాత పార్టీ కార్యకర్తలు, నేతలతోనూ సీఎం చంద్రబాబు సమావేశమవుతారు. ఆ తర్వాత తిరిగి 2:30 గంటలకు హెలికాప్టర్‌లో విజయవాడ (గన్నవరం ఎయిం`పోర్టు)కు చేరుకుంటారు.గంట విరామం అనంతరం మధ్యాహ్నం 3:30 గంటలకు గన్నవరం ఎయిర్‌పోర్టు నుంచి బయలుదేరి సాయంత్రం 4:30 గంటలకు కడప ఎయిర్‌పోర్టుకు చేరుకుంటారు. అక్కడి నుంచి రోడ్డు మార్గంలో బయలుదేరి 5 గంటలకు ఒంటిమిట్టలోని టీటీడీ వసతి గృహానికి చంద్రబాబు చేరుకుంటారు. తర్వాత ఆరు గంటలకు ఒంటిమిట్టలోని శ్రీకోదండ రామాలయానికి చేరుకుని ప్రభుత్వం తరపున స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పిస్తారు. ఆ తర్వాత 6:45 గంటల మిగతా 2లో

## కోలుకుంటున్న మార్క్ శంకర్

సింగపూర్‌లో జరిగిన అగ్నిప్రమాదంలో గాయపడ్డ
పవన్ తనయుడు మార్క్ శంకర్
మరో మూడు రోజుల పాటు వైద్యుల పర్యవేక్షణ
ప్రస్తుతం ఆసుపత్రిలో మార్క్ శంకర్‌ను
దగ్గరుండి చూసుకుంటున్న పవన్ దంపతులు
మార్క్ శంకర్‌కు సంబంధించి
ఆసుపత్రి నుంచి బయటకు వచ్చిన లేటెస్ట్ ఫొటో
క్షణాల్లో నెట్టింట వైరల్‌గా మారిన పిక్



(షణ్ముఖ వెలుగు, అమరావతి, ఏప్రిల్ 9)

సింగపూర్ పాఠశాలలో జరిగిన అగ్నిప్రమాదంలో గాయపడిన ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చిన్న కుమారుడు మార్క్ శంకర్ ప్రస్తుతం ఆసుపత్రిలో కోలుకుంటున్నాడు. మరో మూడు మిగతా 2లో



## ఎవరినీ వదిలే ప్రసక్తే లేదు వైఎస్ అవినాశ్ రెడ్డి

(షణ్ముఖ వెలుగు, అమరావతి, ఏప్రిల్ 9)

కూటమి ప్రభుత్వం రాక్షసానందం పొందుతోందని మండిపాటు వైసీపీ కేడర్ వినాశనమే లక్ష్యంగా ఏపీ అధికారులు పనిచేస్తున్నారని వైసీపీ ఎంపీ వైఎస్ అవినాశ్ రెడ్డి మండిపడ్డారు. అక్రమ కేసులు పెట్టి వైసీపీ నేతలను అరెస్ట్ చేస్తున్నారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం రాక్షసానందం పొందుతోందని అన్నారు. అన్నీ గుర్తు పెట్టుకుంటామని, అందరినీ గుర్తు పెట్టుకుంటామని... మిగతా 2లో

# ఇది కేవలం మా ఇల్లు కాదు...

మా నిబద్ధతకు ప్రతీక
ఇది తమ కుటుంబానికి ఎంతో భావోద్వేగభరితమైన రోజు మంత్రినారా లోకేశ్

(షణ్ముఖ వెలుగు, అమరావతి, ఏప్రిల్ 9)

రాష్ట్ర రాజధాని అమరావతిలో సీఎం చంద్రబాబు నూతన ఇంటి నిర్మాణానికి నేడు భూమి పూజ జరిగింది. ఈ కార్యక్రమంలో చంద్రబాబుతో పాటు నారా భువనేశ్వరి, మంత్రి నారా లోకేశ్, బ్రాహ్మణి, దేవాన్ష్ పాల్గొన్నారు. ఈ శంకుస్థాపన కార్యక్రమంపై లోకేశ్ సోషల్ మీడియా వేదికగా స్పందించారు. "ఇవాళ నాకు, నా కుటుంబానికి ఎంతో భావోద్వేగభరితమైన రోజుగా నిలిచిపోతుంది. కోట్లాది మంది ప్రజల కలల ప్రతిరూపం రాజధాని అమరావతిలో మా కొత్త ఇంటి నిర్మాణానికి మా నాన్న చంద్రబాబు గారు భూమి పూజ చేయడాన్ని ఎంతో గర్వంగా, కృతజ్ఞతా భావంతో వీక్షించాను. మన రాష్ట్ర భవిష్యత్తు కోసం మా నాన్న ఊహించిన ప్రపంచస్థాయి రాజధానిగా అమరావతిని నిర్మించాలన్న కలకు ఇది పునరుజ్జీవనం. ఈ పవిత్రమైన కార్యక్రమంలో నా తల్లి భువనేశ్వరి, నా శక్తికి మూలస్తంభం నారా బ్రాహ్మణి, నా ముద్దుల కుమారుడు దేవాన్ష్ తో కలిసి పాల్గొనడం ఒక దీవెన వంటిది. ఇది మా ఇల్లు మాత్రమే కాదు... మా నిబద్ధతకు ప్రతీక. అమరావతిని మర్చిపోలేదు... దీన్ని మరింత బలంగా, మరింత పట్టుదలతో, ఎన్నడూ లేనంత మరింత అందంగా పునర్ నిర్మిస్తున్నాం. మన రాజధాని మళ్లీ పునరుజ్జీవం పొందుతోంది... అలాగే మన ఆంధ్రప్రదేశ్ స్ఫూర్తి కూడా దూసుకుపోతోంది" అంటూ లోకేశ్ పేర్కొన్నారు.



## సర్.. నాకు హిందీ రాదు... తెలుగులో మాట్లాడతా.. ప్రధానితో ఏపీ మహిళ

(షణ్ముఖ వెలుగు, ఢిల్లీ, ఏప్రిల్ 9)



, ఢిల్లీ: ముద్రా యోజన 10వ వార్షికోత్సవం సందర్భంగా ఆ రుణాల ద్వారా తాను ఎదిగిన తీరును ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఓ మహిళ ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి వివరించారు. తనకు హిందీ రాదని, తెలుగులో మాట్లాడతానని ఆమె విజ్ఞప్తి చేయడంతో ప్రధాని అందుకు అంగీకరించారు. దాంతో ఆమె తన నేపథ్యాన్ని వివరించారు. "నాకు 2009లో పెళ్లయింది. 2019 వరకు గృహిణిగా ఉన్నాను. కెనరా బ్యాంక్ రీజినల్ సెంటర్ ఫర్ ట్రైనింగ్‌లో జనపనార (జూట్) బ్యాగ్‌ల తయారీపై నేను 13 రోజులు శిక్షణ తీసుకున్నాను. ఆ తర్వాత మిగతా 2లో

## హురియత్‌తో మూడు సంస్థల తెగతెంపులు

కేంద్ర హోంమంత్రి అమిత్ షా వెల్లడి

(షణ్ముఖ వెలుగు, ఢిల్లీ, ఏప్రిల్ 9)



జమ్మూకశ్మీర్ అఖిలపక్ష హురియత్ కాన్ఫరెన్స్‌తో తాజాగా మరో మూడు సంస్థలు తెగతెంపులు చేసుకున్నాయని కేంద్ర హోం మంత్రి అమిత్ షా మంగళవారం ప్రకటించారు. అవి జమ్మూకశ్మీర్ ఇస్లామిక్ పొలిటికల్ పార్టీ, జమ్మూకశ్మీర్ ముస్లిం డెమోక్రటిక్ లీగ్, కశ్మీర్ ఫ్రీడం ఫ్రంట్ సంస్థలని వివరించారు. ఆ సంస్థలు వేర్పాటు వాదానికి స్వస్తి పలికాయని తెలిపారు. దీంతో జమ్మూకశ్మీర్‌లో ఇప్పటి వరకూ వేర్పాటువాదాన్ని త్యజించిన సంస్థల సంఖ్య 11కు చేరింది. ఈ పరిణామం భారత రాజ్యాంగం పట్ల ప్రజలకున్న విశ్వాసాన్ని తెలియజేస్తోందని అమిత్‌షా తన సోషల్ మీడియా పోస్టులో పేర్కొన్నారు. సమైక్యమైన, శక్తిమంతమైన భారతదేశ ఆవిర్భావం దిశగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దార్శనికత నేడు మరింత బలోపేతమైందని అమిత్‌షా పేర్కొన్నారు. గత నెలలో కూడా హురియత్ కాన్ఫరెన్స్‌లో భాగస్వాములైన అనేక సంస్థలు ఆ సంస్థతో తెగతెంపులు చేసుకుంటున్నట్టు ప్రకటించాయి.

**జమ్మూకశ్మీర్ అభివృద్ధి పథకాలపై అమిత్ షా సమీక్ష**

జమ్మూకశ్మీర్‌లో అభివృద్ధి పథకాల పురోగతిని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా మంగళవారం సమీక్షించారు. ఇందుకోసం ఏర్పాటైన ఉన్నతస్థాయి సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు. 370వ రాజ్యాంగ అధికరణాన్ని రద్దు చేసిన అనంతరం జమ్మూకశ్మీర్‌లో తలెత్తిన సానుకూలతల్ని పటిష్ఠం చేయడం కోసం భద్రతా సంస్థలన్నీ సమన్వయంతో పనిచేయాలని ఆయన ఈ సందర్భంగా అన్నారు. తీవ్రవాదాన్ని నిర్మూలించి చిరకాలం నిలిచే శాంతిని స్థాపించేందుకు కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన వెల్లడించారు. జమ్మూకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా, ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా, కేంద్ర హోం మంత్రిత్వ శాఖకు చెందిన పలువురు సీనియర్ అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. అమిత్‌షా మూడు రోజుల అధికారిక పర్యటన కోసం సోమవారం జమ్మూకశ్మీర్‌కు విచ్చేశారు. ఈ సందర్భంగా తొలుత ఆయన 2023లో తీవ్రవాదులతో జరిగిన ఘర్షణలో అమరుడైన డీఎస్పీ, కీర్తిచక్ర అవార్డు గ్రహీత హుమయూన్ ముజమ్మిల్ భట్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ముజమ్మిల్ తండ్రి.. రిటైర్డ్ ఐజీ గులాం హసన్ భట్ తదితరులతో ఆయన దాదాపు 20 నిమిషాలు గడిపారు. మరోవైపు అమిత్‌షా పర్యటన సందర్భంగా కశ్మీర్ వ్యాప్తంగా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు.

# చైనాలో భారత వ్యతిరేక వ్యాఖ్యలు.. యూనస్‌కు షాకిచ్చిన కేంద్రం

(షణ్ముఖ వెలుగు, ఢిల్లీ, ఏప్రిల్ 9)



ఇంటర్నెట్‌డెస్క్: షేక్ హసీనా ప్రభుత్వం కూలిపోయిన దగ్గరి నుంచి భారత్-బంగ్లాదేశ్ మధ్య సంబంధాలు ఒత్తిడికి గురవుతున్నాయి. ఇటీవల చైనా పర్యటనలో బంగ్లా తాత్కాలిక సారథి మహమ్మద్ యూనస్ చేసిన వ్యాఖ్యల వేళ కేంద్రం తీవ్రంగా స్పందించింది. ఆ దేశానికి ఉన్న ట్రాన్స్ షిప్‌మెంట్ సౌకర్యాన్ని రద్దుచేసింది. కొన్నిరోజుల క్రితం చైనా పర్యటనకు వెళ్లిన యూనస్ భారత్‌ను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు మననేతల ఆగ్రహానికి కారణమయ్యాయి. "భారత్‌లోని ఈశాన్య రాష్ట్రాలు పూర్తిగా భూపరివేష్టితమైవున్నందున బంగాళాఖాతానికి మేమే సంరక్షకులం. ఇదొక పెద్ద ప్రయోజనాలకు అవకాశం కల్పిస్తోంది. అందుకే మా దేశంలో పెట్టుబడులు పెట్టండి" అని యూనస్ చైనాను ఆహ్వానించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో బంగ్లా ఎగుమతుల నిమిత్తం 2020లో ఇచ్చిన ట్రాన్స్‌షిప్‌మెంట్ సదుపాయాన్ని రద్దు చేస్తూ సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఇన్‌డైరెక్ట్ ట్యాక్సెస్ అండ్ కస్టమ్స్ ఉత్తర్వులు ఇచ్చింది. "జూన్ 29, 2020 తేదీన ఇచ్చిన సర్క్యులర్‌ను తక్షణమే రద్దు చేయాలని నిర్ణయించడమైనది. అయితే భారత్‌లోకి ఇప్పటికే ప్రవేశించిన కార్గో రవాణాకు అనుమతి ఉంది" అని పేర్కొంది. 2020 ఉత్తర్వుల ప్రకారం.. బంగ్లాదేశ్‌కు చెందిన ఎగుమతులు భారత్ మీదుగా (భూ, జల, వాయు మార్గాల్లో) నేపాల్, భూటాన్, మయన్మార్ వెళ్లడానికి అనుమతి ఉంది. ఇప్పుడు దీనిని రద్దు చేయడం వల్ల భారత్‌కు ప్రయోజనం చేకూరనుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. టెక్స్‌టైల్, పాదరక్షలు, రత్నాలు, ఆభరణాల ఎగుమతిదారులకు ఉపయోగకరంగా ఉంటుందని భావిస్తున్నారు. ఇక యూనస్ వ్యాఖ్యలకు జై శంకర్ కౌంటర్ ఇచ్చిన సంగతి తెలిసిందే. బంగాళాఖాతంలో భారత్‌కు పొడవైన తీర రేఖ ఉందని గుర్తుచేశారు. తర్వాత ప్రధాని మోదీ- యూనస్ భేటీ కూడా జరిగింది. అక్రమ వలసలు, మైనార్టీలపై దాడులు, హసీనా అప్పగింత అంశాలు వారిద్దరి మధ్య చర్చకు వచ్చాయి.

## టీడీపీ పగ్గాలు లోకేశ్ కి అప్పగించాలి

ఎస్వీఎస్ఎన్ వర్మ కీలక వ్యాఖ్యలు
మరోసారి వర్మ వ్యాఖ్యల కలకలం
కాకినాడ జిల్లా టీడీపీ ఆఫీసులో ప్రజాదర్బార్
లోకేశ్ యువగళం పాదయాత్ర పార్టీ విజయానికి దోహదం చేసిందని వెల్లడి

(షణ్ముఖ వెలుగు, అమరావతి, ఏప్రిల్ 9)



పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ మరోసారి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. నారా లోకేశ్ ను డిప్యూటీ సీఎం చేయాలని ఇటీవల వ్యాఖ్యానించి కలకలం రేపిన వర్మ... తాజాగా లోకేశ్ కు టీడీపీ పగ్గాలు అప్పగించాలని అన్నారు. కాకినాడ జిల్లా టీడీపీ కార్యాలయంలో జరిగిన ప్రజాదర్బార్‌లో ఆయన మాట్లాడుతూ... పార్టీకి లోకేశ్ నాయకత్వం ఎంతో అవసరమని, మిగతా 2లో

## బియ్యం నాణ్యతను పరిశీలించిన మంత్రి నాదెండ్ల

బియ్యం బస్తా తూకంలో తేడా రావడంతో సిబ్బందిపై ఆగ్రహం
ప్రైవేటు వ్యక్తుల ఆధీనంలో ఉన్న దుకాణం సీజ్
ఇకపై ఏపీ ప్రభుత్వ ఆధ్వర్యంలోనే దుకాణం నడుస్తుందని ప్రకటన

(షణ్ముఖ వెలుగు, అమరావతి, ఏప్రిల్ 9)

ఢిల్లీలోని ఏపీ భవన్ లో ఉన్న పౌరసరఫరాల శాఖ దుకాణాన్ని ఏపీ పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ నేడు ఆకస్మిక తనిఖీ చేశారు. అక్కడ అందుబాటులో ఉంచిన బియ్యం నాణ్యతను పరిశీలించారు. బియ్యం బస్తా తూకంలో తేడా మిగతా 2లో



## మొదటి పేజీ తరువాయి

### 11, 12 తేదీల్లో ఏలూరు, కడప జిల్లాల్లో
## చంద్రబాబు పర్యటన...

నుంచి 8:30 గంటల వరకు జరగనున్న ఒంటిమిట్ట సీతారామ కల్యాణ మహోత్సవంలో చంద్రబాబు పాల్గొంటారు.అనంతరం 8:40 గంటలకు అక్కడి టీటీడీ గెస్ట్ హౌస్‌కు చేరుకుని రాత్రికి అక్కడే బస చేయనున్నారు. మరునాడు అంటే 12వ తేదీ శనివారం ఉదయం 9 గంటలకు చంద్రబాబు కడప విమానాశ్రయానికి చేరుకుని అక్కడ నుంచి ప్రత్యేక విమానంలో ఉదయం 10:30 గంటలకు గన్నవరం చేరుకుంటారు. అక్కడ నుంచి రోడ్డుమార్గంలో బయలుదేరి ఉండవల్లి నివాసానికి సీఎం చేరుకుంటారు.

## ఎవరినీ వదిలే ప్రసక్తే లేదు
## వైఎస్ అవినాశ్ రెడ్డి

అక్రమ కేసులు పెడుతూ, వేధింపులకు గురి చేస్తున్న ఎవరినీ ఎవరినీ వదిలే ప్రసక్తే లేదని హెచ్చరించారు. మాజీ డిప్యూటీ సీఎం అంజాద్ బాషాను కడపలో అవినాశ్ రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అవినాశ్ ఈ వ్యాఖ్యలు చేశారు. అంజాద్ బాషా సోదరుడు అహ్మద్ బాషాను ఇటీవల పోలీసులు అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే అంజాద్ బాషాను అవినాశ్ పరామర్శించారు. తీవ్రవాది మాదిరి అహ్మద్ బాషాను ముంబైకి వెళ్లి తీసుకొచ్చారని మండిపడ్డారు. అహ్మద్ బాషాను అరెస్ట్ చేసిన తర్వాత టీడీపీ నేతలు సంబరాలు చేసుకోవడం దారుణమని అన్నారు. తప్పుడు కేసు పెట్టి అహ్మద్ ను అరెస్ట్ చేశారని మండిపడ్డారు. కడపలో టీడీపీ నేతలు కవ్వింపు చర్యలకు పాల్పడుతున్నారని అన్నారు.

## సర్.. నాకు హిందీ రాదు...
## తెలుగులో మాట్లాడతా..
## ప్రధానితో ఏపీ మహిళ

కెనరా బ్యాంకు వాళ్లే ఎలాంటి పూచీకత్తు లేకుండా రూ.2 లక్షల ముద్రా రుణం ఇచ్చారు. 2019 నవంబరులో వ్యాపారం మొదలుపెట్టాను. నా చెల్లింపులు బాగా ఉండటాన్ని చూసి బ్యాంకు 2022లో రూ.9.5 లక్షల రుణం ఇచ్చింది. ఇప్పుడు నా దగ్గర 15 మంది పనిచేస్తున్నారు. అందరూ గ్రామీణ స్వయం ఉపాధి కేంద్రంలో శిక్షణ పొందిన వారే. అందరూ గృహిణులే. ఒకప్పుడు అక్కడే శిక్షణ పొందిన నేను ఇప్పుడు నాలాంటి మహిళలకు బోధిస్తున్నాను. ఈ అవకాశం ఇచ్చినందుకు ఎంతో రుణపడి ఉంటాను" అని ఆ మహిళ పేర్కొన్నారు. ఆమె ఎదుగుదలను ప్రధాని మోదీ అభినందించారు.

## టీడీపీ పగ్గాలు లోకేశ్ కి అప్పగించాలి

లోకేశ్ తెలుగుదేశం పార్టీ రథసారథిగా నియమించాలని చంద్రబాబుకు విజ్ఞప్తి చేశారు. లోకేశ్ యువగళం పాదయాత్రతో పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహం నింపారని, అది పార్టీ విజయానికి దోహదం చేసిందని వర్మ అన్నారు. అంతేకాకుండా పార్టీ భవిష్యత్తు కోసం 2047 ప్రణాళికను రూపొందించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. లోకేశ్ నాయకత్వానికి కార్యకర్తలు సంపూర్ణ మద్దతు తెలపాలని పిలుపునిచ్చారు.మంత్రి నారా లోకేశ్ చాలాకాలంగా టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు టీడీపీ జాతీయ అధ్యక్షుడిగా వ్యవహరిస్తుండగా, పల్లా శ్రీనివాసరావు ఏపీ టీడీపీ చీఫ్ గా ఉన్నారు.

## బియ్యం నాణ్యతను పరిశీలించిన మంత్రి నాదెళ్ల

రావడంతో సిబ్బందిపై మంత్రి నాదెండ్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. పౌరసరఫరాల శాఖ పేరుతో ప్రైవేటు వ్యక్తుల ఆధీనంలో ఉన్న ఆ దుకాణాన్ని సీజ్ చేశారు. ఏపీ భవన్ లో నెల రోజుల్లో ప్రభుత్వ దుకాణం ఏర్పాటు చేస్తామని మంత్రి అక్కడిక్కడే ప్రకటించారు. ఇకపై ఏపీ భవన్ లోని దుకాణం పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలోనే నడుస్తుందని స్పష్టం చేశారు. ఈ తనిఖీల్లో మంత్రి నాదెండ్లతో పాటు పౌరసరఫరాల శాఖ కార్యదర్శి సౌరభ్ గౌర్, ఏపీ భవన్ రెసిడెంట్ కమిషనర్ లవ్ అగర్వాల్ కూడా పాల్గొన్నారు.

## కోలుకుంటున్న మార్క్ శంకర్

రోజుల పాటు మార్క్ వైద్యుల పర్యవేక్షణలో ఉంటాడని ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం ఆసుపత్రిలో పవన్‌తో పాటు ఆయన సతీమణి అన్నా లెజ్నోవా దగ్గరుండి కుమారుడిని చూసుకుంటున్నారు. తాజాగా మార్క్ శంకర్‌కు సంబంధించి ఆసుపత్రి నుంచి లేటెస్ట్ ఫొటో ఒకటి బయటకు వచ్చింది. ఈ పిక్‌లో పవన్ తనయుడు తాను క్షేమంగా ఉన్నానని సింబాలిక్‌గా చెప్పడం కనిపిస్తోంది. ఇక ఈ ఫొటో చూసిన పవన్ అభిమానులు కాస్త ఊపిరి పీల్చుకుంటున్నారు. ఇప్పుడీ ఫొటో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. కాగా, ప్రమాదంలో మార్క్ శంకర్‌కి కాళ్లు, చేతులకు చిన్నపాటి గాయాలు అయ్యాయని, ఊపిరితిత్తుల్లోకి పొగ వెళ్లడంతో అనారోగ్యం పాలయ్యాడని వైద్యులు తెలిపారు. దాంతో ముందు అత్యవసర వార్డులో ఉంచి చికిత్స అందించారు. కాస్త కోలుకోవడంతో ఆ తర్వాత జనరల్ వార్డుకు మార్చినట్లు తెలుస్తోంది. మరో మూడు రోజుల పాటు పర్యవేక్షణలో ఉంచి పలు పరీక్షలు చేయాల్సి ఉంటుందని పవన్ కల్యాణ్‌కి వైద్యులు తెలిపినట్టు సమాచారం.

# దానిని పాక్ ప్రజలే అంగీకరిస్తున్నారు
# ఉగ్రవాదంపై జైశంకర్ వ్యాఖ్యలు

(షణ్ముఖ వెలుగు, ఢిల్లీ, ఏప్రిల్ 9)



పాకిస్థాన్ పై భారత విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి ఎస్. జైశంకంవిరుచుకుపడ్డారు. భారత్‌లో ఉగ్రవాద కార్యకలాపాలకు పాల్పడుతున్నామని ఆ దేశంలోని పలువురు ప్రజలు బహిరంగంగా.. గర్వంగా చెబుతున్నారన్నారు. న్యూస్18 రైజింగ్ భారత్ సమ్మిట్‌లో భాగంగా మంత్రి మాట్లాడారు."ఇదంతా నేను చెప్పాల్సిన పనిలేదు. కళ్లకు కనిపిస్తోంది. వారే చెప్తున్నారు కూడా. భారతదేశంలో ఉగ్రవాద కార్యకలాపాలకు పాల్పడుతున్నామని బహిరంగంగా ప్రకటించే వ్యక్తులు పాకిస్థాన్‌లో ఉన్నారు. ఇవి ఊహాగానాలు కాదు.. వారు గర్వంగా చెప్తోన్న విషయమిది. మీరొక టెర్రరిజం ఇండస్ట్రీని ప్రారంభిస్తే.. అదే మిమ్మల్ని దెబ్బతీస్తుందని ఎంతోమంది చెప్పారు. ఇప్పుడు మనం చూస్తున్నది అదే. ఉగ్రవాదాన్ని ప్రోత్సహించడం వల్ల నేడు పాక్ మూల్యం చెల్లించుకుంటోంది. నేను మీతో ఉదయం మంచిగా ఉండి.. రాత్రికి మీ ఇంటిపై వచ్చి దాడి చేస్తే మీకు ఒకేనా..? అలాంటివారితో కలిసి ఉంటారా..?" అని విదేశాంగమంత్రి ప్రశ్నించారు. 26/11 ముంబయి దాడుల్లో కీలక సూత్రధారి అయిన తహవూర్ రాణా అప్పగింతపై మంత్రి స్పందించారు. "ఈ అంశంలో కొత్తగా చెప్పడానికి ఏమీలేదు. అమెరికా కోర్టుల నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం" అని తెలిపారు. బలోచిస్థాన్‌లోని అస్థిరతపై మాట్లాడేందుకు నిరాకరించారు. రాణా పాకిస్థాన్‌కు చెందిన కెనడా జాతీయుడు. అతడిని తిరిగి అప్పగించేందుకు భారత్ కొన్నేళ్లుగా ప్రయత్నాలు చేసింది. అప్పగింతను సవాల్ చేసిన రాణా.. న్యాయపరంగా ఉన్న అన్ని అవకాశాలను ఉపయోగించుకున్నా ప్రయోజనం లేకపోయింది. అతడిని తీసుకుని భారతీయ అధికారుల బృందం ప్రత్యేక విమానంలో ఇండియాకు తిరుగు పయనమైనట్లు తెలుస్తోంది. ఈ రాత్రికి లేదా రేపు తెల్లవారుజామున ఆ విమానం భారత్‌కు చేరుకోనున్నట్లు సమాచారం.ఇదిలాఉంటే.. పాక్‌ను ఉద్దేశించి జైశంకర్ గతంలోనూ ఈతరహా వ్యాఖ్యలు చేశారు. "మన పొరుగున ఉన్న పాకిస్థాన్ సీమాంతర ఉగ్రవాదాన్ని ప్రోత్సహించింది. ఇప్పుడు అదే వారి పాలిట శాపమైంది. సీమాంతర ఉగ్రవాదాన్ని అణచివేయాలని భారత్ సహా పలు దేశాలు కోరుతున్నాయి" అని అన్నారు.

**భారత్-చైనా సంబంధాలపై..** ఈ సందర్భంగా డ్రాగన్‌తో సంబంధాలపై జైశంకర్ మాట్లాడుతూ.. అవి సానుకూల దిశలో పయనిస్తున్నాయని అన్నారు. రెండు దేశాల సంబంధాలను సాధారణ స్థితికి తీసుకువచ్చేందుకు ఎంతో కృషి చేయాల్సి ఉందనే అభిప్రాయం వ్యక్తంచేశారు. 2020లో తూర్పు లద్దాఖ్‌లోని గల్వాన్ లోయలో ఇరు దేశాల జవాన్ల మధ్య జరిగిన ఘర్షణతో సంబంధాలు దిగజారాయి. తర్వాత సైనిక, దౌత్యపరమైన చర్చల ఫలితంగా కీలక గస్తీ ఒప్పందం కుదిరిన సంగతి తెలిసిందే. దాని ప్రకారం.. 2020 నాటి యథాస్థితి ఎల్‌ఏసీ వెంబడి ఇక కొనసాగనుంది. ఇరు దేశాల సైనికులు 2020లో గస్తీ నిర్వహించిన పెట్రోలింగ్ పాయింట్లకు ఇక స్వేచ్ఛగా వెళ్లొచ్చు.

# ముద్రా రుణాలుగా రూ.33 లక్షల కోట్లు

పీఎంఎంవై 10వ వార్షికోత్సవంలో ప్రధాని మోదీ వెల్లడి



పీఎం ముద్రా యోజన లబ్ధిదారులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న ప్రధాని మోదీ

(షణ్ముఖ వెలుగు, ఢిల్లీ, ఏప్రిల్ 9)

దేశంలో అసంఖ్యాకమైన వ్యక్తులు తమ వ్యాపార నైపుణ్యాలు ప్రదర్శించేందుకు ముద్రా యోజన ద్వారా హామీలేని రూ.33 లక్షల కోట్ల రుణాలను అందించామని ప్రధానమంత్రి నరేంద్రమోదీ వెల్లడించారు. మొత్తం 52 కోట్ల రుణాలు మంజూరయ్యాయన్నారు. ప్రధానమంత్రి ముద్రా యోజన (పీఎంఎంవై) 10వ వార్షికోత్సవం నేపథ్యంలో పథకం లబ్ధిదారులతో ఆయన మంగళవారం తన నివాసంలో ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముద్రా యోజన అనేక మందిని ఉద్యోగార్థులుగా కాకుండా ఉద్యోగ ప్రదాతలుగా మారేందుకు దోహదం చేసిందని అన్నారు. ముద్రా లబ్ధిదారులలో సగం మంది ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ వర్గాలకు చెందినవారు ఉన్నారని, 70 శాతానికిపైగా మహిళలు ఉండటం చాలా సంతోషంగా ఉందని మోదీ పేర్కొన్నారు. మహిళలు ఎక్కువ రుణాలు పొందడమే కాకుండా వాటిని తిరిగి చెల్లించడంలోనూ ముందున్నారని కొనియాడారు. ఈ పథకాన్ని సమీక్షించి, మరింత మెరుగుపరుస్తామని హామీ ఇచ్చారు. రాబోయేకాలంలో ప్రతి ఔత్సాహిక పారిశ్రామికవేత్తకు రుణ సదుపాయం కల్పించే బలమైన వ్యవస్థను ఏర్పాటు చేయడంపై తమ ప్రభుత్వం దృష్టి సారిస్తుందని మోదీ వివరించారు.

## తోక లేని యుద్ధ విమానం...
# చైనా ఆవిష్కరణ

జే-36 పేరుతో సరికొత్త యుద్ధ విమానం

స్టెల్త్ టెక్నాలజీతో విమానాన్ని తయారుచేసిన చైనా

తక్కువ ఎత్తులో ప్రయాణిస్తూ కెమెరా కంటికి చిక్కిన విమానం

(షణ్ముఖ వెలుగు, ఢిల్లీ, ఏప్రిల్ 9)



చైనా మరోసారి సంచలన ఆవిష్కరణతో ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచింది. సాంప్రదాయ విమానాలకు భిన్నంగా, తోకలేని యుద్ధ విమానాన్ని అభివృద్ధి చేసింది. చైనాలో ఓ జాతీయ రహదారిపై తక్కువ ఎత్తులో ప్రయాణిస్తూ ఈ విమానం కెమెరా కంటికి చిక్కింది. ఈ వినూత్న డిజైన్ విమానం పనితీరును మెరుగుపరచడమే కాకుండా, రాడార్లకు చిక్కకుండా ఉండేలా చేస్తుందని నిపుణులు భావిస్తున్నారు.

ఈ ఆరో తరం యుద్ధ విమానం 36 పేరుతో చైనా వైమానిక దళంలో చేరనున్నట్లు తెలుస్తోంది. తోక లేకపోవడం వల్ల విమానం బరువు తగ్గడంతోపాటు, గాలిలో మరింత వేగంగా, సులువుగా విన్యాసాలు చేయగలదని భావిస్తున్నారు. ఇందులో మూడు ఇంజిన్లు అమర్చినట్టు తెలుస్తోంది.

**స్టెల్త్ టెక్నాలజీలో ముందడుగు**

తోకలేని డిజైన్ రాడార్లకు చిక్కకుండా ఉండే స్టెల్త్ టెక్నాలజీలో ఒక భాగమని నిపుణులు చెబుతున్నారు. దీనివల్ల శత్రుదేశాల రాడార్ వ్యవస్థలను సులభంగా తప్పించుకోగలుగుతుంది. అంతేకాకుండా, అత్యాధునిక ఆయుధాలను మోసుకెళ్లే సామర్థ్యం కూడా ఈ విమానానికి ఉంది. ఈ విమానంలో అధిక మొత్తంలో ఆయుధాలను నిల్వ చేయొచ్చు. ఇది చైనా సైనిక శక్తిని మరింత బలోపేతం చేస్తుందని భావిస్తున్నారు.

**ప్రపంచ దేశాల ఆసక్తి**

చైనా ఈ విమానానికి సంబంధించిన సాంకేతిక వివరాలను గోప్యంగా ఉంచినప్పటికీ, దీని రూపకల్పన, పనితీరుపై ప్రపంచ దేశాలు ఆసక్తిగా గమనిస్తున్నాయి. ముఖ్యంగా అమెరికా, రష్యా వంటి అగ్రరాజ్యాలు ఈ విమానంపై ప్రత్యేక దృష్టి సారించాయి. తోకలేని యుద్ధ విమానం అభివృద్ధి చైనా సాంకేతిక సామర్థ్యానికి నిదర్శనం. ఇది భవిష్యత్తులో యుద్ధ విమానాల రూపకల్పనలో కొత్త మార్పులకు నాంది పలుకుతుందని భావిస్తున్నారు. ప్రస్తుతానికి ఇలాంటి తోకలేని స్టెల్త్ యుద్ధ విమానాలు అమెరికా వద్ద ఉన్నాయి.

# తనకేమీ గుర్తులేదన్న డాక్టర్ ప్రభావతి వ్యాఖ్యలపై రఘురామకృష్ణరాజు స్పందన

రఘురామ కస్టోడియల్ టార్చర్ కేసులో విచారణకు హాజరైన డాక్టర్ ప్రభావతి

తనకేమీ గుర్తులేదని పోలీసులకు చెప్పిన డాక్టర్ ప్రభావతి

(షణ్ముఖ వెలుగు, అమరావతి, ఏప్రిల్ 9)




కస్టోడియల్ టార్చర్ కేసులో తనకేమీ గుర్తులేదని వైద్యురాలు ప్రభావతి పోలీసు విచారణలో చెప్పడంపై ఏపీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు స్పందించారు. పశ్చిమ గోదావరి జిల్లా ఉండిలో పర్యటించిన ఆయన మీడియాతో మాట్లాడుతూ, వైద్యులు ఇచ్చిన నివేదికపై సంతకం చేశానని, గాయాల గురించి తనకు అవగాహన లేదని డాక్టర్ ప్రభావతి చెప్పడం ఆశ్చర్యం కలిగించిందని అన్నారు. ఎంబీబీఎస్ చేసిన ఎవరికైనా కనీస అవగాహన ఉంటుందన్న విషయం ఆమె ఎలా మరిచిపోయారో తెలియదన్నారు. ఆమెకు గతం గుర్తుకు వచ్చే ఏర్పాట్లు జరుగుతాయని తాను భావిస్తున్నానని వ్యాఖ్యానించారు. కోర్టులు మన చేతుల్లో ఉండవు కాబట్టి, ఏ తీర్పు వచ్చినా శిరసావహించాలని తెలిపారు. డాక్టర్ ప్రభావతి గారికి మళ్లీ జ్ఞాపకశక్తి రావాలని కోరుకుంటున్నానని చెప్పారు. కొన్ని సినిమాల్లో గతం మర్చిపోయిన వాళ్లకు ఏదైనా దెబ్బ తగిలిన వెంటనే గతం గుర్తుకు వస్తుందని రఘురామ పేర్కొన్నారు. నిజజీవితంలో ప్రభావతి గారికి ఆ సీన్ రిపీట్ అవ్వాలని, ఆమె మామూలు మనిషి అవ్వాలని, ఎంబీబీఎస్ లో చదివిందంతా మళ్లీ గుర్తుకు రావాలని భగవంతుడ్ని ప్రార్థించడం తప్ప మనం చేయగలిగేది ఏమీ లేదని వ్యాఖ్యానించారు. ఈ నెల 15వ తారీఖు వరకు చూద్దాం... ఏం జరుగుతుందో అని అన్నారు.

షణ్ముఖ
వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు — తెలుగు దినపత్రిక
ప్రకాశం




## నేడు ఒంగోలుకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ అగ్రహారం భూముల పరిశీలన

### కలెక్టరేట్ వద్ద నివేశిత స్థలాలపై ధర్నా

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 9)

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ గురువారం ఒంగోలు రానున్నారు. సిపిఐ ప్రకాశం జిల్లా సమితి ఆధ్వర్యంలో ఒంగోలులో ఇల్లు లేని పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చిన అగ్రహారం భూములను సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణతో పాటుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య, సిపిఐ జిల్లా సమితి సభ్యులు, లబ్ధిదారులతో కలిసి పరిశీలించనున్నారు. అనంతరం రామకృష్ణ లబ్ధిదారులతో మాట్లాడి ఒంగోలు కలెక్టరేట్ వద్ద నిర్వహించే ధర్నాలో పాల్గొంటారు.

# సిఎం, డిజీపీ మాటలు ఖాతరు చేయని ఎస్ఐ




(షణ్ముఖ వెలుగు బ్యూరో, ప్రకాశం, ఏప్రిల్ 9)

**ఓ వైపు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మహిళలకు రక్షణగా తమ ప్రభుత్వం ఉందని చెబుతున్నారు. అందుకు తగినట్లుగా రాష్ట్ర డీజీపీ సైతం శక్తి యాప్‌ను మార్కాపురంలో అంగరంగ వైభవంగా ఆవిష్కరించారు. అయితే ఆ యాప్ మీద కానీ, మహిళలకు రక్షణగా నిలవాల్సిన పోలీసు అధికారులు మాత్రం వాటికి తిలోదకాలు ఇస్తున్నారు. ఓ ఆర్యవైశ్య మహిళ పై సొంత బావ దాడి చేస్తే అందుకు సంబంధించి సీసీ ఫుటేజీ ఉన్నా కూడా యర్రగొండపాలెం ఎస్ఐ తనకేమీ తెలియదన్నట్లు తూతూ మంత్రంగా ఇరు వైపుల నుంచి నామమాత్రపు కేసులు నమోదు చేసి మహిళ పై దాడి చేసిన కేసును మాత్రం నమోదు చేయలేదు. అంటే ఈ కూటమి ప్రభుత్వం మహిళ పై దాడి జరిగినా పట్టించుకోలేని స్థితిలో ఉందని స్పష్టమవుతుంది. కేవలం ఆర్యవైశ్య మహిళ అనే చులకన భావం కూడా కనిపిస్తుందనే చర్చ కూడా పట్టణంలో జోరుగా సాగుతోంది. స్థానిక టీడీపీ నేతలు కొందరు దాడి చేసిన రామకోటయ్యకు వత్తాసు పలుకుతున్నారనే ఆరోపణలు కూడా లేకపోలేదు....ఈ సంఘటన చూస్తే ముఖ్యమంత్రి, డీజీపీల మాటలకు యర్రగొండపాలెం ఎస్ఐ ఇస్తున్న విలువ ఇదేనా అంటూ పట్టణంలో పెద్ద ఎత్తున చర్చించుకుంటున్నారు...**

**వివరాల్లోకి వెళితే...**యర్రగొండపాలెం పట్టణంలో అచ్యుత ఆదినారాయణ, అచ్యుత రామకోటయ్య అనే ఇరువురు అన్నదమ్ములు నివాసం ఉంటున్నారు. ఇద్దరికి పెళ్లిళ్లు అయ్యాయి. పిల్లలు కూడా ఉన్నారు. వారిద్దరికి కలిపి యర్రగొండపాలెం పట్టణంలోని అంబేద్కర్ బొమ్మ సెంటర్లో జాయింట్ గా ఒక షాపు ఉంది. గతంలో అన్నదమ్ములు ఇద్దరూ ఆ షాపు నిర్వహించుకునేవారు. అయితే యర్రగొండపాలెం పట్టణంలో గత మూడేళ్ల కిందట ఒక్కసారిగా పెరిగిన రియల్ ఎస్టేట్ వ్యాపారంలో అచ్యుత ఆదినారాయ రియల్ ఎస్టేట్ వ్యాపారంలో వచ్చిన ఘర్షణల నేపథ్యంలో హత్యకు గురయ్యాడు. దీంతో ఆయన భార్య సుజాక తన పిల్లలకో యర్రగొండపాలెంలోనే నివాసం ఉంటుంది. కాగా ఇటీవల అన్నదమ్ములకు ఇద్దరికి కలిసి జాయింట్గా ఉన్న షాపును తెరచి అచ్యుత రామకోటయ్య అందులో లక్షలు విలువైన సామాగ్రిని విక్రయిస్తుండగా విషయం తెలుసుకున్న అచ్యుత సుజాత జాయింట్గా ఉన్న షాపులో ఉన్న సరుకును నీవు ఒక్కడివే విక్రయించడంలో గల అంతర్యమేమిటని ప్రశ్నించింది. దీంతో అచ్యుత రామకోటయ్య ఏ ఆధారం లేని తన మరదలు సుజాతపై విరుచుకు పడ్డాడు. నీకు దిక్కున్న చోట చెప్పుకోమని ఘర్షణకు దిగాడు. ఈ నేపథ్యంలో జరిగిన పూర్వాపరాలు ఆమె మాటల్లోనే..

**పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించిన సుజాత**

జాయింట్‌గా ఉన్న షాపులోని వస్తువులను తన బావ ఒక్కడే షాపు తెరచి విక్రయిస్తున్నాడని యర్రగొండపాలెం పోలీస్ స్టేషన్కు వెళ్లి ఎస్ఐ చౌడయ్యకు తెలిపింది. న్యాయం చేయాలని కోరింది. దీంతో స్పందించిన ఎస్ఐ వెంటనే సంఘటనా స్థలానికి వెళ్లి జాయింట్‌గా ఉన్న పాపులో

**మహిళ పై దాడి జరిగినా కేసు నమోదు చేయని వైనం**
**భాగమివ్వకపోగా తమ్ముడి భార్యనే చితక బాదిన బావ**
**అడ్డొచ్చిన తమ్ముడి కొడుకు పైన పిడి గుద్దులు**
**పోలీస్ స్టేషన్‌కు వెళ్లినా పట్టించుకోని ఎస్ఐ**
**ఆధార్ కార్డు ఇస్తేనే రిసీవ్డ్ కాపి ఇస్తానని మెలిక**
**న్యాయం జరగక రోధిస్తున్న ఆర్యవైశ్య మహిళ గాధ**

వస్తువులను నీవు ఒక్కడినే విక్రయించడం సరికాదని అచ్యుత రామకోటయ్యకు హితవు పలికారు. సమస్య సాఫీగా పరిష్కారం అయ్యేంత వరకు షాపును తెరవవద్దని మూయించారు. దీంతో కొంత కాలం అచ్యుత రామకోటయ్య షాపు వైపు వెళ్లకుండా ఉన్నాడు.




**తిరిగి షాపు తెరిచే సరికి**

ఉన్నట్టుండి తిరిగి అచ్యుత రామకోటయ్య షాపు తెరచి అందులో ఉన్న వస్తువులను విక్రయిస్తుండడంతో తెలుసుకున్న సుజాత తన కుమారుడు ఇద్దరూ వెళ్లి సమస్య తేలిందాకా షాపు ఎందుకు తెరిచావంటూ ప్రశ్నించారు. దీంతో ముందుగానే వక్కా ప్లాన్లో ఉన్న రామకోటయ్య బండ బూతులు తిడుతూ సుజాతపై చేయి చేసుకున్నాడు. అడ్డొచ్చిన తమ కుమారుడిని సైతం వెంట్రుకలు పట్టుకొని వంచి పడి గుద్దులు గుద్దాడు. అచ్యుత రామకోటయ్యతో పాటు ఆయన భార్య నాగలక్ష్మి సుజాత ఆడపడుచు కుమారుడు కలిసి ఈ దౌర్జన్యానికి దిగారు. తన కుమారుడికి సైతం బాగా దెబ్బలు తగిలాయి, దీంతో సుజాత అతనిని ప్రభుత్వ వైద్యశాలలో చేర్పించి చికిత్సలు చేయించింది. జరిగిన విషయాన్ని తిరిగి ఎస్ఐ చౌడయ్యకు తెలిపింది. ఆయన నేను మాట్లాడతాను నీవు పోలీస్ స్టేషన్ దగ్గరకు వెళ్లమని చెప్పి సుజాతను పోలీస్ స్టేషన్ దగ్గరకు పంపాడు. ఎంతసేపటికి ఎస్ఐ రాకపోవడంతో సుజాత తిరిగి వెనుకకు వచ్చింది. అప్పుడు కూడా తన బావ రామకోటయ్య పాపు తెరచి ఉండడంతో ఇదెక్కడి న్యాయం, తనను పంపించి తన బావ రామకోటయ్యతో షాపు తెరిపించడమేమిటని ప్రశ్నించడంతో ఎస్ఐ అప్పుడు షాపు మూయించాడు. తనకు జరిగిన అన్యాయాన్ని ఈ నెల 2వ తేదిన పోలీస్ స్టేషన్లో రిపోర్టు చేశారు. అయితే 5వ తేది వరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదు. రామకోటయ్య మాత్రం నీవు ఎన్ని కేసులు పెట్టినా పోలీసులు మా పై ఎలాంటి చర్యలు తీసుకోరని డాంభికాలు పలుకుతున్నాడు.

**ఆధార్ కార్డు ఇస్తే రిసీవ్డ్ కాపీ ఇస్తా**

సుజాత పోలీస్ స్టేషన్లో కేసు విషయంలో ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో తనకు ఫిర్యాదు చేసిన రిసీవ్డ్ కాపీ కావాలని అడిగింది. రిసీవ్డ్ కాపీ కావాలంటే నీ ఆధార్ కార్డు ఇస్తేనే రిసీవ్డ్ కాపి ఇస్తానని ఎస్ఐ తెలిపారు. అంతేకాకుండా మహిళ అని కూడా చూడకుండా ఎస్ఐ ఆమె పట్ల దురుసుగా ప్రవర్తిస్తూ రాత్రి 10.30 గంటలు వరకు స్టేషన్లోనే ఉంచారు. దీంతో ఆమె ఎస్‌బి సిఐ రాఘవేంద్రకు ఫోన్ చేసి జరిగిన విషయం అంతా చెప్పడంతో ఆయన ఎస్ఐకు ఫోన్ చేశాడు. అప్పుడు ఇంటికి వెళ్లి ఆధార్ కార్డు తీసుకొచ్చిన తర్వాత ఆధార్ కార్డు తీసుకొని రిసీవ్డ్ కాపి ఇచ్చారు. తాను 5వ తేదిన ఫిర్యాదు చేయగా 6వ తేది డేట్ వేసి రిసీవ్డ్ కాపి ఇవ్వడంతో తేదీ ఎందుకు మార్చారని అడిగింది. దీంతో ఎస్ఐ నీ ఇష్టం వచ్చినట్లు






చేయాలంటే ఇక్కడ కుదరదు. నీవు ఎవరికైనా కంప్లైంట్ చేసుకో.... ఎస్పీకి ఫిర్యాదు చేసినా తిరిగి కేసు నా దగ్గరకు వస్తుంది. నీ ఇష్టం జాగ్రత్త అంటూ బెదిరించాడని సుజాత తెలిపింది....

**ఎస్ఐ తీరు ఇదేనా :** న్యాయం కోసం ఏ ఆధారం లేని ఓ మహిళ తనకు న్యాయం చేయమని పోలీస్ స్టేషన్ మెట్లు ఎక్కితే ఆమెకు న్యాయం చేయకపోగా ఆమెనే బెదిరించి రాత్రి 10.30 గంటలు వరకు స్టేషన్లోనే ఉంచి నీకు దిక్కున్న చోట చెప్పుకోమని ఇబ్బంది పెట్టిన ఎస్ఐ చౌడయ్య తీరు పట్ల సుజాత తీవ్ర మనోవేదనకు గురవుతుంది. రక్షక భటులే భక్షక భటులుగా మారితే తమలాంటి అభాగ్యులకు న్యాయం ఎక్కడ జరుగుతుందని కంటనీరు పెట్టుకుంది. ఆర్యవైశ్యులనే చులకన భావం ఎస్ఐలో స్పష్టంగా కనిపిస్తుందని సుజాత తెలిపింది. ఇప్పటికైనా ఏ ఆధారం లేని తనను దృష్టిలో పెట్టుకొని తన పై దాడి చేసిన రామకోటయ్య, అతని కుమారుడు శ్రీనాధ్‌ల పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతుంది. వారి నుంచి తనకు ప్రాణహాని ఉందని సుజాత వాపోయింది. లేని పక్షంలో రాష్ట్ర ముఖ్యమంత్రి, డిజీపీ లను కలిసి తనకు జరిగిన అన్యాయాన్ని తెలియజేస్తానని సుజాత షణ్ముఖ వెలుగు దినపత్రిక ప్రతినిధికి తెలిపింది.

## పశ్చిమ బైపాస్ రోడ్డు నిర్మాణంపై దృష్టి

### ఒంగోలులో ట్రాఫిక్ రద్దీని తగ్గించేలా చర్యలు

### కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియాతో ఎంపీ మాగుంట సమీక్ష



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 9)

ఒంగోలు నగరంలో ట్రాఫిక్ రద్దీని తగ్గించేలా పశ్చిమ బైపాస్ రోడ్డు నిర్మాణంపై దృష్టి పెట్టినట్లు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి చెప్పారు. దీని ప్రతిపాదనలపై జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియాతో కలిసి బుధవారం ప్రకాశం భవనంలో సంబంధిత అధికారులతో ఆయన సమీక్షించారు. నగరంలో ట్రాఫిక్ రద్దీ, ప్రమాదాలను తగ్గించడంతో పాటు గ్రానైట్ రవాణా చేసే వాహనాలను నగరం వెలుపల నుంచి మళ్ళించేలా త్రోవగుంట నుంచి పెళ్లూరు వరకూ పశ్చిమం వైపున బైపాస్ రోడ్డు నిర్మించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ అంశాలతో పాటు

(తరువాయి 4లో...)



## ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ విజేతలకు అవార్డులు

(షణ్ముఖ వెలుగు, కొండపి ఇన్‌ఛార్జి, ఏప్రిల్ 9)

సహస్ర ఏ1 స్టూడెంట్ యాళ్ళ స్పందన, నరసరాజుపాలెం (6వ క్లాస్) 118 కెమిస్ట్రీ ఎలిమెంట్స్‌ను రికార్డ్ స్థాయిలో 35 సెకన్స్ లో చెప్పి ఇండియా లెవల్‌లో "ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్" లో స్థానం సాధించింది. దానికి సంబంధించిన అవార్డును సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ స్వామి చేతుల మీదగా అందుకున్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థుల ప్రతిభకు సానపడుతూ అత్యుత్తమ ఫలితాలను అందిస్తున్న సహస్ర స్కూల్ కు అభినందనలు తెలిపారు. తన నియోజకవర్గ విద్యార్థి ఇండియా లెవల్‌లో రికార్డు సాధించడం ఆనందంగా ఉందని మంత్రి తెలిపారు. అవార్డు అందుకున్న సమయంలో సహస్ర స్కూల్ డైరెక్టర్ గుమ్మళ్ళ శ్రీనివాస్, అకడమిక్ డైరెక్టర్ త్రిసంధ్య, స్కూల్ కోఆర్డినేటర్స్ బ్రహ్మయ్య, సునీత, విష్ణు ,తిరుపాలు పాల్గొన్నారు.

## తాగునీటికి ఇబ్బంది పడకుండా చర్యలు చేపట్టాలి

### ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 9)

వేసవిలో జిల్లాలోని పట్టణ, గ్రామీణ ప్రాంత ప్రజలు తాగునీటికి ఇబ్బంది పడకుండా అవసరమైన ముందస్తు చర్యలు పటిష్టంగా చేపట్టాలని ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్లోని గ్రీవెన్స్ హాల్లో ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి అధ్యక్షతన జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ సమావేశం (దిశ) జరిగింది. ఈ సమావేశంలో ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియాతో కలసి జాతీయ ఉపాధి హామీ పథకం, జల జీవన్ మిషన్ కార్యక్రమం, పీఎం సూర్య ఘర్ పథకం, పీఎం గ్రామీణ సడక్ యోజన, పీఎం ఆవాస్ యోజన పథకాల కింద పేదలకు మంజూరు చేసిన గృహ నిర్మాణాల పురోగతి, అమృత్ 1, అమృత్ 2 పథకాల ద్వారా ప్రజలకు త్రాగునీటి పథకాలు అమలు, పురోగతిపై శాఖల వారీగా సమీక్షించి అధికారులకు దిశానిర్దేశం చేసారు. ఈ సమావేశంలో ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత,

(తరువాయి 4లో...)



# తాగునీటికి ఇబ్బంది పడకుండా చర్యలు చేపట్టాలి

కనిగిరి, సంతనూతలపాడు ఎమ్మెల్యేలు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, బిఎన్ విజయకుమార్, జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలక్రిష్ణ, ఎంపిపిలు, జడ్పిటిసిలు, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ చైర్మన్ , ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వ నిధులతో జిల్లాలో చేపడుతున్న సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాల అమలు, పురోగతిపై ప్రతి మూడు నెలలకు ఒకసారి సమీక్షించడం జరుగుతుందన్నారు. ఈ వేసవి కాలంలో జిల్లాలోని పట్టణ, గ్రామీణ ప్రాంత ప్రజలు త్రాగునీటికి ఇబ్బంది పడకుండా అవసరమైన ముందస్తు చర్యలు పటిష్టంగా చేపట్టాలన్నారు. ప్రజలతో పాటు మూగ జీవాలకు కూడా త్రాగు నీరు అందించే లక్ష్యంతో నిర్మించే పశువుల నీటి తొట్టెల నిర్మాణాలను నిర్దేశించిన లక్ష్యం మేరకు త్వరగా పుర్తిచేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో రాబోవు 3 నెలలకు (ఏప్రిల్- జూన్) మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా జిల్లా లోని ఉపాది కూలీలకు 1.11 కోట్ల పని దినాలను 2.95 లక్షల కుటుంబాలకు లబ్ది చేకూర్చేలా లక్ష్యాలు నిర్దేశించడమైనదని, అందుకు అనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు ఆయన తెలిపారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలులో భాగంగా చేపట్టబోయే పంచ ప్రాధాన్యాలైన పశువుల నీటి తొట్టెల నిర్మాణం చేపట్టుట, నిర్దేశించిన లక్ష్యం మేరకు ఫారం పాండ్ల నిర్మాణం పూర్తి చేయుట, పంట కాలువ పూడిక తీయుట, సాగు నీటి చెరువులు పూడిక తీయుట, అలాగే సగటు కనీస వేతనం రోజుకు రూ.290 నుంచి రూ.300లకు తగ్గకుండా ఉండేలా కృషి చేయాలని డ్వామా అధికారులను ఆదేశించినట్లు పార్లమెంట్ సభ్యులు తెలిపారు. జిల్లాలో పీఎం సూర్య ఘర్ పథకం పటిష్టంగా అమలు జరిగేలా అధికారులకు ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. ప్రతి ఇంటికి కొళాయి ద్వారా సురక్షితమైన తాగునీరు అందించాలని ప్రభుత్వం నిర్దేశించిందన్నారు. జిల్లాలో జల జీవన్ మిషన్ కింద చేపట్టిన పనులు త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో వివిధ పథకాల కింద చేపట్టిన కార్యక్రమాలను సత్వరం పూర్తిచేసి నిర్దేశించిన లక్ష్యాలు సాధించేలా అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ ఈ నెల 8వ తేదీ నుండి 22 వ తేదీ వరకు 15 రోజుల పాటు జిల్లా వ్యాప్తంగా 7వ పౌష్టికాహార పక్షోత్సవాలు (పోషణ్ పఖ్వాడా) రోజుకు ఒక కార్యక్రమంతో స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు కూడా భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, ప్రజా ప్రతినిధులను కోరడం జరిగింది. మొదటి 1000 రోజుల వరకు బేబి సంరక్షణపై శ్రద్ధ వహించుట, లబ్ధిదారులు స్వయంగా తమంతట తామే పోషన్ ట్రాకర్ లో నమోదు చేసుకునే విధానం పట్ల ప్రచారం చేయుట, పిల్లలలో పోషకాహార లోపం నివారించడం, పిల్లల్లో ఊబకాయాన్ని తగ్గించడానికి ఆరోగ్యకరమైన జీవనశైలి అలవాటు చేసుకునేలా చేయడం, ముఖ్యంగా రక్తహీనత కలిగిన కిషోర భాలికలపై, హై రిస్క్ ప్రేగ్నేట్స్, ఉబకాయ పిల్లలు, బరువు తక్కువ పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించి వారికి అవసరమైన పౌష్టికాహారం అందించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని జిల్లా కలెక్టర్ వివరించారు. ఈ దిశ సమావేశంలో ప్రజాప్రతినిధులు ఏఏ సమస్యలను, అంశాలను ప్రస్తావించారో, ఆయా సమస్యల పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత మాట్లాడుతూ నగరంలోని పోతురాజు కాలువ, నల్ల కాలువల్లో పుడిక తీత పనులు చేపట్టాల్సిన అవసరం వుందని కోరారు. అలాగే అమృత పథకం కింద ఒంగోలు నగరంలో చేపట్టిన పైప్ లైన్ల నిర్మాణాలు అసంపూర్తిగా ఉన్నవని, వాటిని త్వరగా పూర్తీ చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ కనిగిరి ప్రాంతం ఫ్లోరైడ్ పీడిత ప్రాంతమని, ఈ ప్రాంత ప్రజలు త్రాగునీటికి ఇబ్బందులు పడుతున్నారని, త్రాగునీటి సమస్య పరిష్కారానికి అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. అలాగే పశ్చిమ ప్రకాశం ప్రాంతంలో ఉపాధి హామీ పథకం కింద కొత్త వాటర్ షెడ్స్ నిర్మాణాలకు ప్రతిపాదనలు పంపాలని కోరారు. గత ప్రభుత్వ కాలంలో నిర్మించిన అముల్ సెంటర్స్ ను వినియోగంలోకి తేవాల్సిన అవసరం వుందని, అలాగే అసంపూర్తిగా వున్న సచివాలయాలు, ఆర్ బి కే నిర్మాణాలను త్వరగా పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని కోరారు. సంతనూతలపాడు ఎమ్మెల్యే బిఎన్ విజయకుమార్ మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు తాగునీటి ఇబ్బంది లేకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని, అమృత పథకం కింద సంతనూతలపాడు నియోజకవర్గ పరిధిలో చేపట్టే పనుల వివరాలు తెల్పాలని ఆయన అధికారులను కోరారు. ఈ సమావేశానికి హాజరైన పలువురు ఎంపిపిలు, జడ్పిటిసిలు ఆయా మండలాలకు సంబంధించిన పలు సమస్యలను సమావేశంలో ప్రస్తావించడం జరిగింది. బంగారు బాల్యం కార్యక్రమానికి గాను జాతీయ స్థాయిలో జిల్లాకు స్కోచ్ అవార్డు రావడం పట్ల ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియాకి పూల మొక్కను బహుకరించి ప్రత్యేకంగా అభినందించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు, జిల్లా పరిషత్ సిఈఓ చిరంజీవి, సిపిఓ వెంకటేశ్వరరావు, డ్వామా పిడి జోసెఫ్ కుమార్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ బాల శంకరరావు, హౌసింగ్ పిడి శ్రీనివాస ప్రసాద్, పబ్లిక్ హెల్త్ ఈఈ శ్రీనివాస సంజయ్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.












# పోషణ పక్వాడ కార్యక్రమంపై అవగాహన ర్యాలీ




**(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, ఏప్రిల్ 9)**

మండల కేంద్రమైన పొన్నలూరులో బుధవారం అంగనవాడి సూపర్వైజర్ రమాదేవి అధ్యక్షతన పోషణ పక్వాడ కార్యక్రమంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా రమాదేవి మాట్లాడుతూ పోషణ పక్వాడా కార్యక్రమం అనేది పిల్లలు, కౌమారదశలో ఉన్న బాలికలు, గర్భిణీ స్త్రీలు, పాలిచ్చే తల్లుల పోషకాహార లోపాలను తగ్గించడానికి వారి ఆరోగ్యాలను మెరుగుపరచడానికి ప్రతి సంవత్సరం నిర్వహించే కార్యక్రమం పిల్లల జీవితంలో మొదటి వెయ్యి రోజులు పై దృష్టి సారిస్తారు. ఇది పిల్లల అభివృద్ధికి కీలకమైన కాలం అన్నారు. పోషణ పక్వాడ కార్యక్రమం 15 రోజులపాటు ఏప్రిల్ 8 నుండి 22 వరకు జరుగుతుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు ఆశ ,హరిత, సిహెచ్ఓ సుబ్బారావు, అంగనవాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

# పశ్చిమ బైపాస్ రోడ్డు నిర్మాణంపై దృష్టి



భవిష్యత్తు అవసరాలను కూడా దృష్టిలో పెట్టుకుని ప్రతిపాదనలు రూపొందించాలని అధికారులకు ఆయన సూచించారు. అందుకోసమే ప్రాథమికంగా ఈ సమావేశం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ ఏడాదే పనులు ప్రారంభించేలా ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు ఆయన సూచించారు. సంబంధిత శాసనసభ్యులు అందరినీ సంప్రదించి తుది నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. సంతనూతలపాడు ఎమ్మెల్యే బి.ఎన్.విజయ్ కుమార్ మాట్లాడుతూ సంతనూతలపాడులో ట్రాఫిక్ రద్దీని, గ్రానైట్ రవాణా చేసే హెవీ వాహనాల రాకపోకలను ప్రధానంగా నియంత్రంచాల్సి ఉందన్నారు. సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డి.పి.ఆర్ )ను రూపొందించేటప్పుడు ఈ అంశాలను పరిగణనలోకి తీసుకోవాలని ఆయన కోరారు. దీనిపై అధికారులు స్పందిస్తూ నిర్మాణ వ్యయం, సామాజిక, పర్యావరణ, ఇంజనీరింగ్, తదితర అంశాలను పరిగణనలోకి తీసుకొని ప్రతిపాదనలను రూపొందిస్తామని చెప్పారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణ, కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, జడ్పీ సీఈవో చిరంజీవి, డిపిఓ వెంకట నాయుడు, ఆర్ అండ్ బి ఎస్.ఈ. దేవానంద్, ఆర్.డబ్ల్యు.ఎస్. ఎస్.ఈ. బాల శంకరరావు, ఒంగోలు మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు, పంచాయతీరాజ్, జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ అధికారులు పాల్గొన్నారు.


# బ్రహ్మోత్సవాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 9)**

ఒంగోలు కేశవస్వామిపేటలో శ్రీ ప్రసన్న చెన్నకేశవ స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా బుధవారం ప్రత్యేక పూజా కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో శివ కుమార్ ఆలయ మర్యాదలతో ఆయనను ఘనంగా సత్కరించారు. ప్రత్యేక పూజల అనంతరం స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో తాతా ప్రసాద్, బెల్లం సత్యం, శీనారెడ్డి, రమణారెడ్డి, నాదెండ్ల సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.







# బీసీ లెక్కలు బయట పెట్టాలి

## బీసీ సమన్వయ కమిటీ రాష్ట్ర అధికార ప్రతినిధి

### ధరణికోట లక్ష్మీనారాయణ



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 9)

ప్రకాశం జిల్లా కలెక్టర్ ఆఫీస్ ఎదురు మంచి పుస్తకం దగ్గర బీసీ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 11న మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి రోజు ప్రభుత్వం దగ్గర బీసీ లెక్కలు 52 శాతంగా తేలిందని దాన్ని బయట పెట్టాలని బీసీల మహాధర్నా పాంప్లెట్‌ని ఆవిష్కరించటం జరిగింది. ఈ కార్యక్రమంలో బీసీ సమన్వయ కమిటీ రాష్ట్ర అధికార ప్రతినిధి ధరణికోట లక్ష్మీనారాయణ మాట్లాడుతూ గత ప్రభుత్వం కలెక్టర్ల ఆధ్వర్యంలో సచివాలయం సిబ్బందితో జనాభా లెక్కలు తీశారని ,దానిలో బీసీలు 52 శాతంగా తేలింది. అయితే కూటమి ప్రభుత్వం ఎప్పటిలాగే బీసీలకు 36% ఇస్తానని కేంద్రానికి లేఖ రాయటం హాస్యాస్పదమని నిజంగా తెలుగుదేశం పార్టీకి బీసీల మీద ప్రేమ ఉంటే ప్రభుత్వం దగ్గర ఉన్న బీసీ లెక్కల బయటపెట్టి స్థానిక సంస్థల్లోనూ విద్యా,ఉద్యోగాల్లో 52% చట్టం చేయాలని డిమాండ్ చేశారు. ప్రకాశం జిల్లా చైర్మన్ బోట్ల సుబ్బారావు మాట్లాడుతూ గత ప్రభుత్వం బీసీ కులగణన చేపట్టడం జరిగిందని ఎన్నికల నేపథ్యంలో బీసీ కులగణన లెక్కలు బయటికి రావటం జాప్యం జరిగిందని ఇప్పుడైనా కూటమి ప్రభుత్వం 52 శాతం బీసీకుల లెక్కల ప్రకారం స్థానిక సంస్థల ఎలక్షన్స్ జరపాలని లేనియెడల అన్ని ప్రజాసంఘాలతో కలిసి బీసీల వాటా వచ్చేదాకా ఉద్యమం చేస్తామని తెలియజేశారు. బీఎస్పీ పార్టీ జిల్లా అధ్యక్షులు తాటిపర్తి వెంకటస్వామి మాట్లాడుతూ బీసీల న్యాయమైన కోరిక తీరేవరకు బీఎస్పీ పార్టీ బీసీలకు అండగా ఉండదని తెలియజేశారు.. ఓ.పి.డి.ఆర్ రాష్ట్ర అధ్యక్షులు చావల సుధాకర్ మాట్లాడుతూ 75 సంవత్సరాల నుంచి బీసీలను మోసం చేయడం చాలని ప్రభుత్వం దగ్గర ఉన్న బీసీ లెక్కలు 52 శాతం బయటపెట్టి బీసీ జనాభా దామాషా ప్రకారం స్థానిక సంస్థలను విద్యా,ఉద్యోగాల్లో చట్టం చేయాలని డిమాండ్ చేశారు. ఇండిపెండెంట్ లేబర్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు దాసరి సుందరం గారు మాట్లాడుతూ 70 సంవత్సరాల నుంచి బీసీలు మోసానికి గురవుతున్నారని వారి కోసం ఇండిపెండెంట్ లేబర్ పార్టీ పూర్తి మద్దతు తెలియజేస్తుందని తెలిపారు. బీసీ సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ గుంటూరు మస్తాన్ రావు మాట్లాడుతూ ఈనెల 11 కలెక్టర్ ఆఫీస్ దగ్గర జరుగు బీసీల మహాధర్నాన్ని జిల్లాలో ఉన్న బీసీలందరూ పార్టీలకతీతంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సమన్వయ కమిటీ జిల్లా కో-కన్వీనర్ పెద్దన్న ,బీసీ సమన్వయ కమిటీ రాష్ట్ర నాయకులు కుట్టుబోయిన కోటి యాదవ్ ,బీసీ సమన్వయ కమిటీ జిల్లా కో-కన్వీనర్ కాకుమాను రవిచంద్ర ,ఒంగోలు నియోజకవర్గ బీసీ సమన్వయ కమిటీ కన్వీనర్ నాగళ్ళ వీరాంజనేయులు, బీసీ సమన్వయ కమిటీ జిల్లా మహిళా చైర్మన్ దూల దుర్గ భవాని యాదవ్, అప్పారావు యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల చర్యలు ఖండిస్తున్నాం

### సోలార్ భారత్ పెట్రోలియం పరిశ్రమల పేరుతో ఉద్యోగ అవకాశాలు వస్తాయని కల్లబొల్లి మాటలు

### 139 బీసీ కులాలు జేఏసీ రాష్ట్ర చైర్మన్ మిరియం శ్రీనివాసులు



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఏప్రిల్ 9)

సోలార్ భారత్ పెట్రోలియం పరిశ్రమల పేరుతో అభివృద్ధి జరుగుతుందని ఉద్యోగ అవకాశాలు వస్తాయని కల్లబొల్లి మాటలు చెబుతున్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల చర్యలను ఖండిస్తున్నట్లు 139 బీసీ కులాలు జేఏసీ రాష్ట్ర చైర్మన్ మిరియం శ్రీనివాసులు ఒక ప్రకటన విడుదల చేశారు. అభివృద్ధి పేరుతో ప్రజల జీవితాలతో ఆడుకోవద్దని ప్రజలను రోగాల పాలు చేయవద్దని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పునరా ఆలోచన చేసి భారీ పరిశ్రమలను కరేడు నుండి ఆనుమడుగు సారాయిపాలెం వరకు ఎక్కడ కూడా నిర్మాణం చేయవద్దు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు. గతంలో రామాయపట్నం ఓడరేవు కోసం భూమి ఇచ్చిన రైతులకు నేటికీ పరిహారం అందక కలెక్టర్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారని అలాగే ఎన్నో సంవత్సరాల నుండి పోలవరం ప్రాజెక్టు భూమి ఇచ్చిన రైతులు నేటికీ డబ్బులు కొరకు ఎదురుచూస్తున్న విషయాన్ని శ్రీనివాస్ ప్రస్తావించారు. పోలవరం ప్రాజెక్టు వల్ల గాని రామాయపట్నం ఓడరేవు వలన ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేదు , ఇప్పుడు సోలార్ భారత్ పెట్రోలియం పరిశ్రమల వలన ప్రజల ప్రాణాలకు హాని ఉన్నదని, రోగాలతో ఇబ్బంది పడవలసి వస్తుందని అలాంటి పరిశ్రమలు ఎట్టి పరిస్థితులలో ఏర్పాటు చేస్తే ఆమోదించే ప్రసక్తే లేదని తెలిపారు త్వరలో వివిధ రూపాలలో పరిశ్రమలకు వ్యతిరేకంగా ఉద్యమం చేపట్టబోతున్నామని శ్రీనివాసులు తెలిపారు. పరిశ్రమల వలన అంత అభివృద్ధి జరుగుతుంటే ప్రధానమంత్రి గుజరాత్‌లో ఏర్పాటు చేసుకోవచ్చు కదా, అలాగే ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి కుప్పంలో ఏర్పాటు చేసుకోవచ్చు కదా అక్కడ అభివృద్ధి అవసరం లేదని ప్రశ్నించారు. సముద్ర తీర ప్రాంతాన్ని పరిశ్రమల క్యారిడారిగా ఏర్పాటు చేస్తూ ప్రజల జీవితాలను చీకటిమయం చేయవద్దని ప్రభుత్వాలని కోరారు. నూటికి 80 శాతం ప్రజలకు సెంటు భూమిలేని వారు ఉన్నారని 20 శాతం వారికి భూములు ఉంటే వారు అభివృద్ధి చెందుతారు తప్ప ఎనభై శాతం ప్రజలు తింటానికి తిండి లేకుండా నానా అవస్థలు పడాల్సి వస్తుందని 80 శాతం ప్రజల పక్షాన భారీ పరిశ్రమలకు వ్యతిరేకంగా ఎంతటి పోరాటానికైనా సిద్ధంగా ఉన్నామని శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు.

# బ్రహ్మోత్సవాల గోడ పత్రిక ఆవిష్కరణ

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, ఏప్రిల్ 9)

మార్కాపురంలోని శ్రీలక్ష్మి చెన్నకేశవస్వామి ఆలయంలో ఈ నెల 11 నుంచి జరిగే బ్రహ్మోత్సవాలకు సంబంధించిన గోడ పత్రికను బుధవారం ఆలయ ఈవో గోలమారి శ్రీనివాసరెడ్డి రథ సప్తమి కమిటీ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి సోదరులు టీడీపీ పార్టీ పోల్ మేనేజ్మెంట్ ఇంచార్జ్ కందుల రామిరెడ్డి, మాజీ మున్సిపల్ ఛైర్మన్ వక్కలగడ్డ మల్లిఖార్జున, ఆలయ అర్చకులు, తదితరులు పాల్గొన్నారు.



# పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలి

### యుటిఎఫ్ ప్రకాశం జిల్లా శాఖ ఆధ్వర్యంలో

### ప్రభుత్వ బడులలో విద్యార్థుల ఎన్‌రోల్‌మెంట్ పోస్టర్ ఆవిష్కరణ

### పోస్టర్‌ను ఆవిష్కరించిన కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, డిఈఓ కిరణ్ కుమార్

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 9)

ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేసే కార్యక్రమంలో భాగంగా జిల్లా యుటిఎఫ్ ఆధ్వర్యంలో పిల్లలందరిని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని, ఇంటింట ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించాలని ఆ విధంగా ప్రతి ఉపాధ్యాయుడు ప్రజల దగ్గరికి వెళ్లి ప్రభుత్వ పాఠశాల యొక్క ప్రాధాన్యత వివరించి పిల్లలను ఆకర్షించే విధంగా ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించాలని యుటిఎఫ్ ప్రకాశం జిల్లా శాఖ కోరుతున్నది. ప్రభుత్వం కల్పిస్తున్న వసతులను భవిష్యత్తులో వాటి ఉపయోగాలను వివరిస్తూ క్వాలిటీ ఎడ్యుకేషన్ అందరికీ అందే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. యుటిఎఫ్ ప్రత్యేక ఎన్రోల్మెంట్ డ్రైవ్ అనే కార్యక్రమాన్ని ప్రారంభించిందని ఈ సందర్భంగా ఎన్రోల్మెంట్ డ్రైవ్ పోస్టర్‌ను డీఈఓ ద్వారా ఆవిష్కరింపచేశారు. కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు కొమ్మోజు శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు షేక్ అబ్దుల్ హై వీరాంజనేయులు, జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్ రవి,జిల్లా సహాధ్యక్షురాలు జి ఉమామహేశ్వరి, జిల్లా కోశాధికారి ఎన్ చిన్నస్వామి, జిల్లా కార్యదర్శులు పి బాల వెంకటేశ్వర్లు నల్లూరి వెంకటేశ్వరరావు, సిహెచ్ ప్రభాకర్ రెడ్డి, ఎం.సంధ్యారాణి, తాత వెంకటేశ్వర్లు, ఎస్.కె జిలాని,సీనియర్ కామ్రేడ్ సిహెచ్ ఉమామహేశ్వరరావు, కాట్రగడ్డ నరసింహారావు,ఎస్వి కొండారెడ్డి ,కే లక్ష్మీనారాయణ, కొప్పులు హనుమంతరావు, ఆర్ నారాయణ, రమణమూర్తి జోష్న, చంద్రశేఖరయ్య, తదితరులు పాల్గొన్నారు.





# 101 టెంకాయలతో జనసేన నాయకుల పూజ





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 9)

ఒంగోలులోని మంగమ్మ కాలేజీ వద్ద గల ఆంజనేయ స్వామి గుడిలో జనసేన పార్టీ అధ్యక్షుడు, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కుమారుడు మార్క్ శంకర్ పవనోవిచ్ త్వరగా కోలుకోవాలని, ఆ దేవుడి ఆశీస్సులు ఉండాలని ఒంగోలు నియోజకవర్గ జనసేన పార్టీ ఆధ్వర్యంలో 101 టెంకాయలతో పూజ కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమానికి రవిశంకర్ గ్రూప్ అధినేత, ప్రకాశం జిల్లా జనసేన పార్టీ నాయకులు కంది రవిశంకర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శులు చనపతి రాంబాబు,కృష్ణ పెన్నా ప్రాంతీయ కమిటీ సభ్యురాలు బొందిల శ్రీదేవి, ఒంగోలు నగర జనసేన పార్టీ ఉపాధ్యక్షులు పిల్లి రాజేష్, ఒంగోలు నగర జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శులు పల్ల ప్రమీల,దండే అనిల్,ఒంగోలు నగర జనసేన పార్టీ కార్యదర్శులు గోవింద్ కోమలి,మనోజ్ రాయల్, ఆకుపాటి ఉష,మాల్యాద్రి నాయుడు,ఒంగోలు నగర సంయుక్త కార్యదర్శి సుంకర కళ్యాణి, తన్నీరు ఉష,3వ డివిజన్ అధ్యక్షురాలు షేక్ ముంతాజ్, 2వ డివిజన్ అధ్యక్షులు బ్రహ్మానాయుడు, 38వ డివిజన్ అధ్యక్షులు ఆలా నారాయణ, 9వ డివిజన్ అధ్యక్షులు నరసింహారావు,15వ డివిజన్ ఉపాధ్యక్షులు ఉంగరాల సాయి, 16వ డివిజన్ అధ్యక్షులు అల్లూరి శ్రీహరి, ఉపాధ్యక్షులు కర్రీ శ్రీకాంత్, 21వ డివిజన్ అధ్యక్షురాలు వాసుకి నాయుడు, 37వ డివిజన్ అధ్యక్షులు నరహరి సాంబయ్య, జనసేన నాయకులు కాసాని వాసు, తిరుమలశెట్టి వెంకట్రావు, బాయిరెడ్డి వేణు, వెంకటేష్, జగతపి మహేష్, శ్రీ సాయి, అంజిని నాయుడు, బండారు గిరి, వెంకటేశ్వర్లు నీడికొండ, అవినాష్ నాయుడు, పోలిరెడ్డి, కాకుమాను శివరావు, ఆనంద్ నాయుడు కత్తుల, వీర మహిళలు నక్క ప్రమీల, ఏడుంబాకుల అనూష, నాగేంద్రం, తెలుగు మహిళలు దుర్గ మల్లేశ్వరి, కొక్కిలిగడ్డ లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# అనధికార లేఔట్లలో ప్లాట్లు కొనుగోలు చేస్తే నష్టపోవాల్సి వస్తోంది

### జాయింట్ కలెక్టర్, ఒంగోలు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ వైస్ చైర్మన్ ఆర్ గోపాలకృష్ణ



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 9)

అనధికార లేఔట్లలో ప్లాట్లు కొనుగోలు చేస్తే నష్టపోవాల్సి వస్తుందని జాయింట్ కలెక్టర్, ఒంగోలు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ వైస్ చైర్మన్ ఆర్.గోపాలకృష్ణ చెప్పారు. స్థిరాస్తి కొనుగోలుదారులు ఈ విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఒంగోలు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ పరిధి, ఈ విభాగం అందించే సేవలు, అనుమతులు, తదితర వివరాలతో పాటు స్థిరాస్తి కొనుగోలుదారులకు అవసరమైన సూచనలు చేసేలా రూపొందించిన పోస్టర్లను, కరపత్రాలను బుధవారం ప్రకాశం భవనంలో ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, కనిగిరి ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి, సంతనూతలపాడు ఎమ్మెల్యే బి ఎన్ విజయకుమార్, ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాతలతో కలిసి ఆవిష్కరించారు.

# శ్రీ వేనూతల కాటంరాజు దేవస్థానం చైర్మన్‌గా గుమ్మా గంగరాజు





(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, ఏప్రిల్ 9)
రాష్ట్రంలో ప్రసిద్ధి పొందిన శ్రీ వేనూతల కాటంరాజు దేవస్థానం పాలకమండలి చైర్మన్ గుమ్మా గంగరాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం సాయంత్రం స్థానిక ప్రెస్ క్లబ్లో యాదవ మహాసభ జాతీయ ప్రధాన కార్యదర్శి పీఎల్పీ యాదవ్ అధ్యక్షతన యాదవ సంఘం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పీఎల్పే మాట్లాడుతూ కాటంరాజు దేవస్థానం అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ పాటు పడాలని కోరారు. ఇటీవల జరిగిన కాటంరాజు తిరుణాల సందర్భంగా జరిగిన అభివృద్ధి కార్యక్రమాలకు వైపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్బాబు అందించిన సేవలు మరువలేనివని అన్నారు. కాటంరాజు దేవస్థానానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం రహదారిని నిర్మించాల్సిన అవసరం ఉందని ఇందుకు సంబంధించి సంబంధిత అధికారులకు ప్రతిపాదనలు పంపించడం జరిగిందని అన్నారు. నూతన చైర్మన్ గా ఎన్నికైన గుమ్మా గంగరాజు మాట్లాడుతూ తనపైన ఎంతో నమ్మకంతో కాటంరాజు దేవస్థానం పాలకమండలి చైర్మన్ బాధ్యతలను అప్పచెప్పిన యాదవ సంఘం ప్రతినిధులందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. దేవస్థానం అభివృద్ధి కోసం అవిరాల కృషి చేస్తానని ఈ సందర్భంగా మీ అందరి సహాయ సహకారాలు అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం ప్రతినిధులు ఒంటేరు నాగేశ్వరరావు, గుమ్మా బాల నాగయ్య, సుబ్బారావు, పిన్నిక చక్రపాణి, తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్ర రాష్ట్ర శ్రీ షిరిడి సాయి ధర్మ పరిరక్షణ సేవా సొసైటీ గౌరవ అధ్యక్షుడిగా మానుగుంట





(షణ్ముఖ వెలుగు, కందుకూరు, ఏప్రిల్ 9)
ఆంధ్ర రాష్ట్ర శ్రీ షిరిడి సాయి ధర్మ పరిరక్షణ సేవా సొసైటీ గౌరవ అధ్యక్షుడిగా మాజీ మంత్రి మానుగుంట మహీధర్‌రెడ్డి, గౌరవ సలహాదారునిగా మాజీ మంత్రి ముక్కు కాశిరెడ్డి సంఘం యొక్క విధులు నిర్వహించేందుకు తమ అంగీకారాన్ని తెలియజేసినందుకు రాష్ట్ర కమిటీ కార్యదర్శి గోపాలుని హరి హరరావు అభినందనలు తెలిపారు. ఆయనతో పాటు సహాయ కార్యదర్శి దేవకి సుబ్రహ్మణ్యం, ప్రకాశం జిల్లా బాబా ఆలయాల అధ్యక్షుడు అలహరి చంచల రావు, కందుకూరు నుంచి శ్రీరామ్ మూర్తి, నరసింహారావు, కనిగిరి నుండి ముచ్చర్ల ధర్మారావు, వాగిచెర్ల వెంకటేశ్వర్లు, మహేందర్‌రెడ్డిని, ముక్కు కాశి రెడ్డిని ఘనంగా సన్మానించారు. రాష్ట్ర అధ్యక్షుడు సాయి దాసు, ఉపాధ్యక్షుడు కర్లపూడి కృష్ణ, సహాయ కార్యదర్శి ఆదిపూడి సాయిరాం, మైలవరం బాలాజీ రావు, శ్రీకాకుళం నాగ భూషణం, చిత్తూరు వరలక్ష్మి, వైజాగ్ సత్య కుమార్‌లు తమ అభినందనలు తెలిపారు. సాయి తత్వ ప్రచారామునకు, సేవా కార్యక్రమములకు, మా శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని గౌరవ అధ్యక్షులు, గౌరవ సలహాదారులు తెలిపారు.



# 19 న శ్రీగిరిలో వసంతోత్సవం

## ఉదయం శ్రీవారికి విశేష స్నపన తిరుమంజనం
## సాయంత్రం శ్రీవారికి వసంతోత్సవం
## ఊంజల సేవ, ఫణిదీప్తి బృందం చే గాత్రకచేరి
## శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్‌పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి వెల్లడి

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 9)
ఒంగోలులోని కుర్తాళం శ్రీ సిద్ధేశ్వరీ పీఠ పాలిత శ్రీగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి ఈ నెల 19వ తేదీ శనివారం వసంతోత్సవం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి, ఆర్జిత సేవల ధర్మకర్త ఆలూరు సుశీలా దేవి, కార్య నిర్వహణ ధర్మకర్త సీ వి రామకృష్ణారావు వెల్లడించారు. 19వ తేది శనివారం ఉదయం 6 గంటలకు శ్రీవారికి సహస్ర నామార్చన, 8.30 నుండి విశేష స్నపన తిరుమంజనం నిర్వహిస్తారు. సాయంత్రం 6 గంటలకు శ్రీవారికి వసంతోత్సవం.. అనంతరం 7.30 లకు శ్రీవారికి ఊంజల సేవ.. బొల్లాపల్లి వెంకట ఫణిదీప్తి బృందంచే గాత్ర కచేరీ జరుగుతాయి. శ్రీ గిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి వసంతోత్సవం సందర్భంగా నిర్వహించే వివిధ కార్యక్రమాలలో పాల్గొన దలచిన భక్తులు శ్రీగిరి దేవస్థానం కార్యాలయంలో సంప్రదించి తమ పేర్లను నమోదు చేసుకోవాలని అలాగే పూర్తి వివరాలకు సెల్:9246465282 నంబర్‌ను సంప్రదిం చాలని సూచించారు. కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీగిరి శ్రీవెంకటేశ్వర స్వామి వారికి నిర్వహించే వసంతోత్సవం కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీవారి అనుగ్రహానికి పాత్రులు కావాలని శ్రీగిరి దేవస్థానం నిర్వాహకులు కోరారు.



# అంగన్‌వాడీ సెక్టార్‌లో పోషణ పక్వాడ అవగాహన కార్యక్రమం

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఏప్రిల్ 9)
మండల కేంద్రమైన ఉలవపాడు ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఉలవపాడు అంగన్వాడి సెక్టార్‌లో బుధవారం సిడిపిఓ టి. అరుణ ఆధ్వర్యంలో సూపర్వైజర్ కె.అంజమ్మ పర్యవేక్షణలో పోషణ పక్వాడ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ అరుణ మాట్లాడుతూ ఈ పోషణ పక్వాడ ప్రోగ్రాం ఏప్రిల్ 8 నుండి 22 వరకు పక్షం రోజులు డే వైజ్ గా జరుగుతుందని, మొదట 1000 రోజులు తల్లి బిడ్డలకు ఎంత ముఖ్యమైనవి అనే అంశాలతో పాటుగా రోజువారీగా ప్రోగ్రాం జరగవలసి పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు అందరికీ వేశారా వేయకపోతే వచ్చే వ్యాధుల గురించి అవగాహన, గర్భవతిగా నమోదైనప్పటి నుండి డెలివరీ అయిన తర్వాత రెండు సంవత్సరాల వరకు తల్లి బిడ్డకు పోషకాహారం ఎంత అవసరం అనే విషయాలు గురించి అవగాహన కల్పించారు. గర్భిణీలు పోషకా హారం తీసుకుంటే పండంటి బిడ్డకు జన్మనిస్తారు. అలాగే ప్రతిరోజు బలవర్ధకమైన ఆహారాన్ని కూడా తీసుకోవాలి. పిల్లల తల్లులకు ఇచ్చిన గ్రోత్ కార్డులలో బరువు సూచించిన విధంగా ఉండాలని ప్రతి నెల పిల్లలను అంగన్వాడి కేంద్రానికి తీసుకుని వచ్చి పిల్లల బరువులు ఎత్తులు తనిఖీ చేయించి వారు ఎత్తు బరువు పెరిగేలా చూడాలని తెలియజేశారు. అలాగే ప్రీ స్కూల్ కు వచ్చే పిల్లలను ఐదు సంవత్సరాల వరకు అంగన్వాడీ కేంద్రాలకు పంపిస్తే ఆటపాటల విద్యతో పాటు అంగన్వాడి టీచర్లు పిల్లలను తల్లులుగా చూసుకుంటారని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిడిపిఓ టి అరుణ, సూపర్వైజర్ అంజమ్మ, అంగన్వాడి టీచర్స్, తిరుపతమ్మ, ప్రవీణ, గీత, తల్లులు పాల్గొన్నారు.





# 2 కిలోల గంజాయి పట్టివేత





**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, ఏప్రిల్ 9)**
పట్టణ ప్రాంతంలో పలుచోట్ల గంజాయి విక్రయిస్తున్న, కొనుగోలు చేస్తున్న ముగ్గురిని అరెస్ట్ చేసి వారి వద్ద ఉన్న సుమారు 2 కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నామని మార్కాపురం డిఎస్పి నాగరాజు తెలిపారు. బుధవారం ఆయన తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కేసులో మార్కాపురం పట్టణానికి చెందిన ఎన్నికల సెల్ డిప్యూటీ తహశీల్దార్ ఎం ప్రభావతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు. పట్టణానికి చెందిన సుంకర మధు వెంకట గోపివధ్, పాడి తిరుమలయ్య, షేక్ ఇమ్రాన్‌లను అరెస్టు చేసి వారి వద్ద ఉన్న 1739 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. గంజాయి వ్యవహారంలో విద్యార్థులు ఉండడం శోచనీయమని ఆయన పేర్కొన్నారు. ఈ కేసులో మరికొంత మంది గంజాయి బ్యాచ్ లను గుర్తించే పనిలో ఉన్నట్లు, త్వరలో వారి పై చర్యలకు ఉపక్రమించడం జరుగుతుందని, గంజాయి కొనడంగాని, అమ్మడం గాని, సేవించడంగాని, కలిగిఉండటం గాని చట్టవ్యతిరేకమైన నేరమని, ప్రజలు, ముఖ్యంగా యువత వీటికి దూరంగా ఉండాలని, గంజాయి మత్తుకు అలవాటు పడి తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని తెలిపారు. జిల్లాలో గంజాయి రవాణా చేసిన, అమ్మిన, సేవించినా కఠిన చర్యలు కుంటామని, గంజాయికి సంబందించిన ఎలాంటి సమాచారం ఉన్నా వెంటనే స్థానిక పోలీసులకు లేదా డయల్ 112 కు లేదా పోలీసు వాట్సాప్ నంబరు 9121102266 కు సమాచారాన్ని అందించాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలియజేశారన్నారు. మీడియా సమావేసంలో సిఐ సుబ్బారావు, ఎస్ఐలు సైదుబాబు, రాజమోహన్, అంకమ్మరావు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

**పోలీసులకు ఎస్పీ అభినందనలు**

గంజాయి అక్రమ రవాణా, సేవించే ముగ్గురు వ్యక్తులను అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి గంజాయి స్వాధీన పరచుకోవడంలో ప్రతిభ చూపిన మార్కాపురం డిఎస్పీ యు నాగరాజు, మార్కాపురం సర్కిల్ ఇన్స్‌పెక్టర్ పి సుబ్బారావు, మార్కాపురం పట్టణ పోలీస్ స్టేషన్ ఎస్ఐలు సైదు బాబు, రాజా మోహన్, పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ప్రత్యేకంగా అభినందించారు.





## ఎంపి మాగుంటను మర్యాదపూర్వకంగా కలిసిన మార్కాపురం జనసేన ఇన్‌ఛార్జి ఇమ్మడి కాశీనాథ్

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 9)
ఒంగోలు నగరం నందు ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డిని బుధవారం ఆయన నివాసంలో మార్కాపురం జనసేన పార్టీ ఇన్‌ఛార్జి ఇమ్మడి కాశీనాథ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. క్షేమంగా ఉండి ప్రజలకు మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాశీనాథ్ వెంట మార్కాపురం జనసేన నాయకులు విజయరావు, నరసింహారావు, బెల్లంకొండ గోపి, తదితరులు పాల్గొన్నారు.

## కొండపి సిడిపిఓ ఆఫీసులో పోషణ పక్వాడ వారోత్సవాలు

**(షణ్ముఖ వెలుగు, కొండపి ఇన్‌ఛార్జి, ఏప్రిల్ 9)**
కొండపి సిడిపిఓ ఆఫీసులో ఘనంగా ప్రారంభమైన జాతీయ పోషణ పక్వాడ వారోత్సవాలు కొండపిలోని అంగన్వాడీ కేంద్రంలో జాతీయ పోషణ పక్వాడ వారోత్సవాల్లో భాగంగా గర్భవతులు, హైరిస్క్ ఉన్నవారికి మంచి పౌష్టిక ఆహారం తీసుకోవాలని అమీ మియాతో ఉన్న కిషోర్ బాలికలు ఐరన్‌తో కూడిన ఆకుకూరలు తినాలన్నారు. గర్భిణులకు తెలియజేసి వారికి ఆరోగ్యము వారు తినవలసిన పౌష్టికాహారము గురించి సిడిపిఓ మాధవి లత వివరించారు. పిల్లలు ఎత్తు, బరువులు గుర్తించి పిల్లలకి పౌష్టికాహారం అందించాలని సిడిపిఓ మాధవి అన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ విక్టోరియా రాణి, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, గర్భిణుల తల్లులు, పిల్లలు, కిషోర బాలికలు పాల్గొన్నారు.







# ప్రతి ఒక్కరికి చేరువయ్యేలా శక్తి యాప్ పై అవగాహన





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 9)**
జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ఆదేశాల మేరకు శక్తి టీం ముండ్లమూరు కేజీబీవీ(గర్ల్స్) విద్యార్థినిలకు శక్తి యాప్ యొక్క ప్రాముఖ్యత, ఆవశ్యకత గురించి తెలియచేస్తున్నారు. శక్తి టీం విద్యార్థినిలకు యాప్ గురించి తెలియజేసి, యాప్ డౌన్‌లోడ్ , వినియోగం ఏ విధంగా చేయాలో వివరించారు. శక్తి యాప్ మహిళల భద్రతకు రూపొందించబడిందని, అత్యవసర పరిస్థితులలో పోలీస్ తక్షణ సహాయం అవసరమైనప్పుడు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఆపద ఆ సమయంలో ఎస్ఓఎస్ బటన్ ప్రెస్ చేసి ఎలా రక్షణ పొందవచ్చునో అవగాహన కల్పించారు. మహిళలు ఒంటరిగా ప్రయాణం చేసే సమయంలో యాప్ లోని సేఫ్ ట్రావెల్ అను ఆప్షన్ ఎంచుకొని దానిలో ఎక్కడ నుండి ఎక్కడికి వెళు తున్నారను వివరాలు నమోదు చేస్తే వెళు తున్న మార్గాన్ని కంట్రోల్ రూమ్ నుండి ట్రాక్ చెయ్యబడుతుందన్నారు. వెళ్లవలిసిన మార్గంలో కాకుండా వేరే మార్గంలో వాహనం వెళుతుంటే వెంటనే దగ్గరలోని పోలీసులకు సందేశం వెళుతుందని క్షణాల్లో పోలీసులు బాధితురాలు ఉన్న ప్రదేశానికి చేరుకొని రక్షణ కల్పిస్తారని తెలిపారు. ఆపద సమయంలో ఆడ, మగ , చిన్న, పెద్ద అనే వ్యత్యాసం లేకుండా ప్రతి ఒక్కరికి ఉపయోగకరమని ప్రజలకు చెప్పారు.మహిళల భద్రత మరియు రక్షణ కోసం శక్తి యాప్ ను తప్పనిసరిగా ప్రతి ఒక్కరూ స్మార్ట్ ఫోన్ నందు డౌన్లోడ్ చేసుకోవాలని వారికి అవగాహన కల్పించి, యాప్ డౌన్ లోడ్ చేస్తున్నారు. ఆపదలో ఉన్న మహిళలకు శక్తి యాప్ ఒక రక్షణ కవచంలా ఉపయోగపడుతుంది.

# పిల్లల పై తల్లిదండ్రుల పర్యవేక్షణ చాలా ముఖ్యం

### జి హెచ్ ఎఫ్ చైర్మన్ డాక్టర్ ప్రవీణ్ కుమార్

**(షణ్ముఖ వెలుగు, కనిగిరి, ఏప్రిల్ 9)**
పిల్లల భవిష్యత్తు, సురక్షితం, సమగ్రమైన అభివృద్ధి కోసం తల్లిదండ్రుల పర్యవేక్షణ చాలా ముఖ్యమని గుడ్ హెల్ప్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ మంద్రు ప్రవీణ్ కుమార్ అన్నారు. బుధవారం కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని దేవాంగ నగర్ లో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రుల పర్యవేక్షణ వలన పిల్లలను ప్రమాదాల నుంచి కాపాడటం,వారు ఎక్కడ ఉన్నారో,ఎవరితో ఉన్నారో తెలుసుకోవడం ద్వారా వారి భద్రతను నిర్ధారించవచ్చునని తెలిపారు. పిల్లలకు సరైన మార్గదర్శకత్వం ఇవ్వడం ద్వారా వారు మంచి నిర్ణయాలు తీసుకునేలా మరియు బాధ్యతాయుతంగా ఉండేలా ప్రోత్సహించవచ్చుని తెలిపారు.పిల్లలకు సరైన నియమాలు మరియు పరిమితులు విధించడం ద్వారా వారు బాధ్యతాయుతంగా మరియు క్రమశిక్షణతో ఉండటానికి సహాయపడుతుందని అన్నారు.పిల్లలు చూసే, ఆడే, ఉపయోగించే మీడియాను అంటే సెల్ ఫోన్ పర్యవేక్షించడం ద్వారా వారు మంచి, తగిన కంటెంట్‌కు మాత్రమే పరిమితం అయ్యేలా చూసుకోవచ్చునని పిల్లలు ఎవరితో సమయం గడుపుతున్నారో తెలుసుకోవడం ద్వారా వారు మంచి స్నేహితులతో మాత్రమే సంబంధాలు కలిగి ఉండేలా చూసుకోవచ్చునని తెలిపారు.తల్లిదండ్రులు తమ పిల్లల పర్యవేక్షణ ద్వారా వారు బెట్టింగ్, మాదకద్రవ్యాల వినియోగానికి దూరంగా ఉండేలా చూసుకోవచ్చునని మీ పిల్లలతో ఓపెన్‌గా, నిజాయితీగా మాట్లాడండి వారు ఎదుర్కొనే సమస్యలను, వారి ఆలోచనలను తెలుసుకోండం ద్వారా పిల్లలను ఆత్మహత్యల నుండి కాపాడుకోవచ్చునని అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో బంగారు బాల్యం కమిటీ సభ్యులు, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.



# పేదలందరికీ నివాస స్థలాలు మంజూరు చేయాలి



ఇ(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, ఏప్రిల్ 9)

అనేక సంవత్సరాల నుంచి సొంత ఇళ్లు లేక అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న అర్హులైన పేదలందరికీ నివాస స్థలాలు మంజూరు చేయాలని నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి అందె నాసరయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నివాసస్థలాలు మంజూరు చేయాలని, అపరిష్కృతంగా ఉన్న పేదల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సీపీఐ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాసరయ్య మాట్లాడుతూ తాము అధికారంలోకి వస్తే అర్హులైన పేదలందరికీ యుద్ధ ప్రాతిపదికపై నివాస స్థలాలతో పాటు గృహ నిర్మాణం కూడా పూర్తి చేసి ఇస్తామని ఎన్నికల్లో పదేపదే ప్రకటించిన ఎన్డీఏ కూటమి అధికారం అనంతరం ఈ విషయాన్ని పూర్తిగా మరిచిపోయిందని ఆయన విమర్శించారు. నివాస స్థలాల కోసం సీపీఐ అనేక సంవత్సరాలుగా వివిధ రూపాల్లో ఆందోళన కార్యక్రమాలు చేపడుతున్నప్పటికీ పాలకవర్గాలు స్పందించికపోవడం ఆందోళనకరమని అన్నారు. పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు ఒక్కో కుటుంబానికి స్థలం కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో గృహ నిర్మాణం చేయాలంటే ఇసుక, సిమెంటు, ఇనుము రేట్లు ఆకాశాన్ని అంటుతున్నాయని కావున గృహ నిర్మాణాలకు ప్రభుత్వమే మంజూరు చేస్తున్న నిధులు ఏ మాత్రం సరిపోవని ఒక్కో గృహానికి రూ 5 లక్షలు మంజూరు చేయాలని నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి అందె నాసరయ్య డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎస్‌కె కాశిం మాట్లాడుతూ రోజురోజుకు పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలతో సామాన్య ప్రజలు, కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. తాము అధికారంలోకి వస్తే నిత్యావసర వస్తువుల ధరలను పెంచబోమని చెప్పిన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గతంలో కన్న మరింత ఉధృతంగా ధరలు పెట్రేగిపోతున్నాయని ఆయన అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ధరలు తగ్గించాలని లేనిచో భవిష్యత్తులో మరింత పెద్ద ఎత్తున ఉద్యమాలకు శ్రీకారం చుడుతామని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎస్ కాశిం హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కొనకనమిట్ల, పొదిలి సీపీఐ కార్యదర్శులు కేవీ రత్నం, వీరయ్య, పట్టణ కార్యదర్శి చిత్తారి పెద్దన్న పార్టీ నాయకులు దుప్పట్ల కాశయ్య తదితరులు పాల్గొన్నారు. అనంతరం పై సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని సీపీఐ ప్రతినిధి బృందం సబ్ కలెక్టర్ కార్యాలయంలో అందజేశారు.




## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్



(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, ఏప్రిల్ 9)

స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. అందులో భాగంగా ప్రతినెల 9, 10 వ తేదీలలో గర్భిణీ స్త్రీలను పరీక్షించి వారికి కావలసిన మందులను, ల్యాబ్ పరీక్షలు నిర్వహించి వారికి అవగాహన కల్పించారు. డాక్టర్ ఉమేర మాట్లాడుతూ ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ పథకం భారత ప్రభుత్వం గర్భిణీ స్త్రీలకు ఉచిత ప్రసూతి సంరక్షణకు తోడ్పడుతుందని సురక్షితమైన ప్రసవాన్ని ప్రోత్సహిం చటం తల్లి, బిడ్డ ఆరోగ్యాన్ని నిర్ధారించటం జరుగుతుందని ఆమె తెలిపారు. బుధవారం గర్భిణీ స్త్రీలకు 36 మందికి పరీక్షలు నిర్వహించి వారికి ఆరోగ్యం పట్ల పలు సూచనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు కృష్ణ చైతన్య, రవి కిరణ్, మల్లికార్జున, ఆరోగ్య కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సీనియార్టీ లిస్టు పారదర్శకంగా తయారు చేసి ప్రమోషన్లు ఇవ్వాలి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 9)

యుటిఎఫ్ ప్రకాశం జిల్లా శాఖ ఆధ్వర్యంలో డీఈవోకి మెమోరండం అందించారు. సీనియార్టీ లిస్టును పారదర్శకంగా తయారుచేసి ఉపాధ్యాయులకు ప్రమోషన్లు బదిలీలు సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. ఇప్పుడు పెట్టిన లిస్టులలో అనేక అవకతవకలు జరిగాయని, అవన్నీ సరిచేసి ఉపాధ్యాయుల నుండి వచ్చిన గ్రీవెన్స్‌ను పరిశీలించి సరిచేసి ఫైనల్ లిస్టు తయారు చేయాలని తెలిపారు. కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు కొమోజు శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, షేక్ అబ్దుల్ హై, డి వీరాంజనేయులు ,జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్ రవి జిల్లా సహాధ్యక్షురాలు జి.ఉమామహేశ్వరి, జిల్లా కోశాధికారి ఎన్ చిన్నస్వామి, జిల్లా కార్యదర్శిలు పి .బాల వెంకటేశ్వర్లు, నల్లూరి వెంకటేశ్వరరావు, ఎం సంధ్యారాణి, ప్రభాకర్‌రెడ్డి, ఎస్వి కొండారెడ్డి, సిహెచ్ ఉమామహేశ్వరరావు, డి జోష్ణ, రమణమూర్తి, ఆర్ నారాయణ, లక్ష్మీనారాయణ, దార్ల శీను, కోప్పోలు హనుమంతరావు, చంద్రశేఖరయ్య, ఎస్ కె జిలాని, టి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ పరిధిలో పోషన్ పక్వాడ మహోత్సవాలు



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, ఏప్రిల్ 9)

పోషన్ పక్వాడ మహోత్సవాలలో భాగంగా ఈ నెల 8 నుండి 22వ తేదీ వరకు పోషన్ పక్వాడ కార్యక్రమాలు జరుగుతుందన్నాయి. ఈ క్రమంలో భాగంగా బుధవారం పోషన్ భరోసాలో భాగంగా పోషకహార లోపం మ్యాపింగ్ డ్రైవ్ అన్ని అంగన్వాడీ కేంద్రాలలో నిర్వహించారు. మార్కాపూర్ మున్సిపల్ పరిధిలో కోడ్ నంబర్ 29,30,31 అంగన్వాడీ కేంద్రాలలోని తల్లులను పిలిపించి సమావేశం ఏర్పాటు చేసి బరువుల గురించి అవగాహన కల్పించారు. పిల్లలకు బరువులు, ఎత్తు కొలతలు తీశారు. నార్మల్‌లో 34 మంది ఉన్నారు. మామ్‌లో ఒక్కరిని గుర్తించారు. తల్లికి కౌన్సిలింగ్ ఇచ్చారు. 1000 రోజుల కేర్ గురించి అవగాహన కల్పించుట జరిగినది. డ్రాప్‌అవుట్ పిల్లలు ఉన్నారా అని ఎంక్వయిరీ చేశారు. హైరిస్క్ ప్రెగ్నెంట్‌లకు హెచ్‌బీ టెస్ట్ చేయించారు. కౌన్సిలింగ్ అందించారు. దీనికి ముఖ్య అతిథిగా 31వ వార్డ్ కౌన్సిలర్ మహమ్మద్ సీడీపీవో బి సుశీలదేవి, సూపర్‌వైజర్ ఎం. బుజ్జి, అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు తల్లులు సమావేశానికి హాజరయ్యారు.

# సింగపూర్ అగ్ని ప్రమాద బాధిత చిన్నారులు త్వరగా కోలుకోవాలి

### ప్రత్యేక పూజలు, హోమాలు

### మండల జనసేన నాయకులు వక్కలగడ్డ మణికంఠ కుమార్

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఏప్రిల్ 9)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి జనసేన అధినేత పవన్ కల్యాణ్ చిన్న కుమారుడు మార్క్ శంకర్, తోటి చిన్నారులు త్వరగా కోలుకోవాలని కందుకూరు నియోజకవర్గ జనసేన నాయకులు దేవళ్ళ భాస్కర్ రావు సూచనలు మేరకు ఉలవపాడు మండల కేంద్రంలోని శ్రీ గంగా పార్వతీ సమేత శ్రీ నీలకంఠేశ్వర స్వామి ఆలయంలో స్థానిక జనసేన నాయకులు పూజలు నిర్వహించారు. ముందుగా శాస్త్రోక్తంగా స్వామి వారికి పూజలు చేసి పవన్ కల్యాణ్ గోత్ర నామంతో మార్క్ శంకర్ ఆరోగ్యం మెరుగు పడాలని నీలకంఠేశ్వరునికి పంచామృత అభిషేకం చేసి అష్టోత్తర శతనామ పూజ నిర్వహించారు. అనంతరం మార్క్ శంకర్ మృత్యుంజయుడు గా వర్ధిల్లాలని ప్రత్యేక హోమం నిర్వహించారు. ఆద్యంతం భక్తి పూర్వకంగా అర్చకులు హేమంత్ శర్మ పూజలు నిర్వహించి జనసేన నాయకులకు కూడా దీవెనలు అందజేశారు . ఈసందర్భంగా స్థానిక మండల జనసేన నాయకులు వక్కలగడ్డ మణికంఠ కుమార్ తన సందేశాన్ని ఇస్తూ నిన్న సింగపూర్ అగ్ని ప్రమాదం లో మా జనసేన అధినేత పవన్ కల్యాణ్ గారి చిన్న కుమారుడు మార్క్ శంకర్ మరియు తోటి చిన్నారులు చిక్కుకోవడం బాధాకరం. ఆ చిన్నారులు త్వరగా కోలుకోవాలని ఆ పరమేశ్వరుడు అనుగ్రహం మెండుగా ఉండాలని ఆశించారు. జనసేన నాయకులు మూలగిరి శ్రీనివాస్ తన సందేశాన్ని ఇస్తూ ప్రజా సంక్షేమమే తన ధ్యేయంగా ఇచ్చిన మాట ప్రకారం అడవి తల్లి బాట కార్యక్రమంలో ఉన్న పవన్ కల్యాణ్ గారు తన బిడ్డకు ప్రమాదము జరిగింది అని తెలిసినా ప్రజా కార్యక్రమాలు ముగించుకొని తన బాధిత చిన్నారి మార్క్ శంకర్ దగ్గరకు వెళ్ళడం జరిగింది. తను నమ్మిన కర్మ సిద్ధాంతమే ఆయన బిడ్డను ప్రమాధ ఘంటికలు నుంచి కాపాడింది అని మేం నమ్ముతున్నాం. ఈ దరిమిలా ఈరోజు మేం లోక కల్యాణం కోసం ఇలాంటి ఉత్తమ నాయకుడు నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో పరమేశ్వరుడు అనుగ్రహం మెండుగా ఉండాలని భగవంతుని ప్రార్థిస్తున్నాం. పై కార్యక్రమంలో పాల్గొన్న జనసేన నాయకులు చిలకా ప్రసాద్, లష్కర్ నాగేశ్వరరావు, తూనుగుంట గుప్తా, దన్యాసి శివ, తదితరులు పాల్గొన్నారు.





On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com